నేటి నిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

హైదరాబాద్ ఆదివారం 18-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 102 పేజీలు:6 వెల: రూ.1/-

ఎమ్మెల్సీ కవితకు ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబర్ 17: వచ్చేనెల 2, 3 తేదీల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేరళలో పర్యటించనున్నారు. కేరళలోని కన్నూరులో జరుగనున్న ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ ప్రతినిధులు కవితకు ఆహ్వానం పలికారు.

జనవరి 2వ తేదీ సాయంత్రం జరగనున్న సాంస్కృతిక ఉత్సవాలకు కవిత ముఖ్య అతిథిగా హాజరవుతారు. 3వ తేదీన సంస్కృతిపై జరిగే చర్చలో పాల్గొంటారు.

ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ సమావేశాలను జనవరి 1న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, బీహార్‌తోపాటు వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.

గ్రూప్-3 ,గ్రూప్-4 సర్వీస్ లో టైపింగ్ పోస్టులు భర్తీ చేయాలి

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణలో గ్రూప్-3 మరియు గ్రూప్-4 సర్వీస్ లో టైపిస్ట్ పోస్టులను ఈనెల 23 న విడుదలచేయబోయే నోటిఫికేషన్ లో భాక్తి చేయాలని జా.ఉ.ఇ.ఉ.లో రిజిస్టర్ అయి అర్హత సాధించిన టైపిస్ట్ లు డిమాండ్ చేసారు. ఈ మేరకు బిసి భవన్ లో టైపింగ్ లో అర్హత సాధించిన నిరుద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ,ఎంపి ఆర్.కృష్ణయ్య ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత కొన్ని సంవత్సరాలుగా జా.ఉ.ఇ.ఉ.లో రిజిస్టర్ అయిన 319 నుండి దాదాపు 80 వేల మందికి పైచిలుకు టైపింగ్ లో అర్హత సాధించినట్లు తెలిపారు.సుమారుగా 20,000 వేల మంది విద్యార్థులు టైపిస్ట్ ఉ స్టెనో పోస్టుల గురించి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారు పాలిటిక్నిక్, ఎ.ఐ.ఎ మరియు ఇంటర్ మీడియెట్ ఒకేషనల్ కోర్స్ లలో కూడా టైపరేటింగ్ కోర్స్ నిర్వహిస్తున్నారు. అలాంటప్పుడు వీరికి ఉద్యోగ అర్హత కల్పించక పోతే ఎలా? అని ప్రశ్నించారు.గతములో జారి చేసిన ఉ.జా.ఔనీ.330లో టైపిస్ట్ పోస్టుల గురించి పేర్కొన్న ప్రభుత్వం ఉ.జా.ఓ.బ.ఔనీ.55/2022లో, 175/2022లలో గ్రూప్-3 ఉ గ్రూప్-4 టైపిస్ట్ పోస్టుల గురించి ఎలాంటి ప్రస్తావన చేయకపోవడాన్ని కృష్ణయ్య తప్పుబట్టారు.తేది:02-06-2018 నోటిఫికేషన్ ఔనీ.10/2018న జారిచేసిన నోటిఫికేషన్ లో టైపిస్ట్ పోస్టులకు అవకాశం ఇవ్వడం వలన గతం కంటే ఆ సంవత్సరము నుండి నిరుద్యోగులలో అవగాహన పెరిగి ఎక్కువ మొత్తం టైపింగ్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.ఇటీవల విధుదల చేసిన తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో విడుదల చేసిన నోటిఫికేషన్ నెంబర్ ఖీఅ.ఔనీ.42/167/2022 లో జూనియర్ అస్సిసెంట్ పోస్ట్ కు అర్హత డిగ్రీ పాటు ప్రభుత్వంచే గుర్తింపు పొందిన టైపింగ్ సర్టిఫికేట్ ను అర్హతగా అడిగిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. అలాగే తెలంగాణ హై కోర్టులో, జిల్లా కోర్టు కూడా కాపిస్ట్, టైపిస్ట్ పోస్టులకు టైపింగ్ సర్టిఫికేట్ తో పాటు డిగ్రీ అర్హత అడిగారన్నారు. తెలంగాణ పరిధిలోని 33 జిల్లాలలోని ప్రభుత్వ ఆఫీసులలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ప్రతిపాధికన డిగ్రీ తో పాటు టైపింగ్ సర్టిఫికేట్ అర్హతగా భర్తీ చేస్తున్నారని,9) ఇతర రాష్ట్రాలలోని జూనియర్ ఆసిస్టంట్ పోస్టుకు డిగ్రీ తో పాటు టైపింగ్ సర్టిఫికేట్ అర్హతగా నియమించిన విషయాన్ని గుర్తు చేసారు.ఈ నెల 23 న టిఎస్సిఎస్సి విడుదలచేసే జి.ఓ లు టైపింగ్ పోస్టు లేక పొతే టిఎస్సిఎస్సి ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈనమావేశంలోగిరీష్, వీరేశం, ప్రదీప్,శ్రీకాంత్,గోపి,సూర్యా,బాలకృష్ణ,నరేష్,మహేష్ సాయి, రాజేంద్రా తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ఆ జిల్లాల్లో ఐటీ హబ్‌లు ప్రారంభం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 17: రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీని విస్తరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఈ క్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఐటీ హబ్‌ల ఏర్పాటునకు విశేషంగా కృషి చేస్తున్నారు. త్రీ డీ మంత్రలో భాగంగా జిల్లా కేంద్రాల్లో ఐటీ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. ప్రస్తుతం ప్రపంచమంతా త్రీ'డీ'.. అంటే, డిజిటైజేషన్, డీకార్బనైజేషన్, డీసెంట్రలైజేషన్ విధానంలో దూసుకుపోతోందని, ఈ త్రీడీమంత్ర కొత్త అవకాశాలను, సృజనాత్మక విధానాలను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ పలు సందర్భాల్లో పేర్కొంటున్న సంగతి తెలిసిందే.

వరంగల్, ఖమ్మం, కరీంనగర్‌లో ఐటీ హబ్‌లు విజయవంతంగా నడుస్తున్నాయని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్లగొండ, సిద్దిపేట, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ త్వరలోనే ఐటీ హబ్‌లు ప్రారంభమవుతాయని ప్రకటించారు.

ఆయా జిల్లాల్లో ఏర్పాటవుతున్న ఐటీ హబ్‌ల ఫోటోలను కేటీఆర్ షేర్ చేస్తూ, పనుల పురోగతిని వివరించారు.

నిజామాబాద్‌లో ఐటీ హబ్ దాదాపు పూర్తయింది.. త్వరలోనే ప్రారంభిస్తామని కేటీఆర్ తెలిపారు. ఐటీ హబ్ కోసం కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే బిగాల గణేశ్‌ను కేటీఆర్ అభినందించారు. ఇక స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెట్టుబడులు తీసుకురావడంలో కృషి చేస్తున్న మహేశ్ బిగాలను కూడా కేటీఆర్ అభినందించారు.

మహబూబ్‌నగర్‌లోనూ ఐటీ హబ్ పూర్తయిందని, ఒక నెల రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ఈ ఐటీ హబ్ పూర్తయ్యేందుకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు.

సిద్దిపేట ఐటీ హబ్ కూడా మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో చక్కటి నిర్మాణంతో రూపుదిద్దుకుంటుందని తెలిపారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ ఐటీ హబ్‌లను ప్రారంభించిన అనంతరం దీన్ని కూడా ప్రారంభిస్తామని చెప్పారు.

నల్లగొండ ఐటీ హబ్ కూడా నిర్మాణంలో ఉందని, 4-6 నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ హబ్ నిర్మాణం పూర్తయ్యేందుకు కృషి చేస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డికి, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి కేటీఆర్ థ్యాంక్స్ చెప్పారు.

మరమ్మతుల పనులకు జీఎస్టీ నుంచి మినహాయింపునివ్వాలి : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 17: రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ కింద 46వేల జలాశయాలు ఉన్నాయని, వీటి ద్వారా 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ ఏటా వీటి నిర్వహణ ఎంతో ముఖ్యమని, మరమ్మతు పనులను జీఎస్టీ నుంచి మినహాయింపునివ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 48వ జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్‌లో మంత్రి హరీశ్‌రావు పాల్గొని, తెలంగాణ ప్రభుత్వం తరపున పలు విజ్ఞప్తులను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు.

జీఎస్టీ నుంచి మినహాయింపులు ఇవ్వాలని కోరారు. పీడీఎస్ (ప్రజా పంపిణీ వ్యవస్థ) సంబంధిత సేవలైన కస్టమ్ మిల్లింగ్, ట్రాన్స్‌పోర్ట్ సేవలకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. పేదలకు అందించే ఈ సేవలపై జీఎస్టీ వేయడంతో రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందని, అందువల్ల మినహాయింపు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీడీల ఆకుపై పన్ను వేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, గిరిజన, పేద, మారుమూల ప్రాంతాలకు చెందిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎంతో మంది బీడీలు తయారీ చేస్తూ ఉపాధి పొందుతున్నారన్నారు.

ఇప్పటికే కేంద్రం బీడీలపై 28 శాతం జీఎస్టీ వేయడం జరిగిందన్నారు. గతంలో తాము తీవ్రంగా వ్యతిరేకించామని, బీడీ ముడిసరుకు అయిన ఆకులపై ఇప్పుడు 18 శాతం జీఎస్టీ వేయడం పేదలు, గిరిజనుల ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. టాక్స్ ఇన్ వాయిస్ రూల్స్ సవరణ ప్రపోజల్ స్వాగతిస్తున్నామని, అయితే దీనిపై ఉన్న సంశయాలను కౌన్సిల్ దృష్టికి తెస్తున్నామన్నారు. ముఖ్యంగా టెలికాం సేవలకు సంబంధించి, ట్రాయ్ రూల్స్‌తో కస్టమర్ అడ్రస్, పిన్ నెంబర్ పేటీఎం, మొబి క్విక్, బిల్ డెస్క్ తదితర ఆన్‌లైన్ వ్యాపార సంస్థల పద్ద ఉండే అవకాశం ఉండదని, దాంతో వినియోగదారులున్న రాష్ట్రాల ఆదాయం ఇతర రాష్ట్రాలకు వెళుతుందన్నారు.

దీన్ని దృష్టిలో పెట్టుకొని మార్పు చేయాలన్నారు. అయితే, మైనర్ ఇరిగేషన్, పీడీఎస్ సంబంధిత సేవలైన కస్టమ్ మిల్లింగ్, బీడీ ఆకులపై జీఎస్టీ నుంచి మినహాయింపులు ఇవ్వాలన్న తెలంగాణ విజ్ఞప్తిపై జీఎస్టీ పూర్తి పరిశీలన నిమిత్తం ఫిట్‌మెంట్ కమిటీకి జీఎస్టీ మండలి సిఫారసు చేసింది. టాక్స్ ఇన్ వాయిస్ రూల్స్ సవరణ అంశంపై తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వెల్లడించారు. సమావేశ లో సీఎస్ సోమేశ్‌కుమార్. కమర్షియల్ టాక్స్ కమిషనర్ నీతూ ప్రసాద్, వాణిజ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉక్రెయిన్ భూభాగాలపై 70కిపైగా మిస్సైల్స్‌ను ప్రయోగించిన రష్యా

కీవ్ డిసెంబర్ 17 :ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి క్షిపణుల వర్షం కురిపించింది. ఉక్రెయిన్ భూభాగాలపై శుక్రవారం 70కిపైగా మిస్సైల్స్‌ను ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా ఒకే రోజు ఇంత పెద్దసంఖ్యలో క్షిపణులతో విరుచుకుపడటం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో దేశంలో రెండో అతిపెద్దదైన, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సొంత పట్టణమైన క్రివీ రిహ్ అంధకారంలో చిక్కుకున్నది. కీవ్, ఖేర్సన్, ఖార్కివ్‌లో విద్యుత్, నీటి సరఫరాకు అంతరాయం కలిగిందని అధికారులు వెల్లడించారు. క్రివీ రిహ్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌పై క్షిపణి పడటంతో ముగ్గురు, ఖేర్సన్‌లో మరొకరు మరణించారని తెలిపారు.

ఫైనల్లో శాంతి సందేశం ఇవ్వాలనుకున్న జెలెన్‌స్కీ.. ఒప్పుకోని ఫిఫా

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్ అర్జెంటీనా, ఫ్రాన్స్ జట్ల మధ్య ఆదివారం జరగనుంది. ఈ మ్యాచ్‌కోసం ప్రపంచం మొత్తం ఎదురు చూస్తోంది. ఈ మ్యాచ్ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫుట్‌బాల్ అభిమానులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ శాంతి సందేశం ఇవ్వాలనుకున్నాడు. అందుకు అనుమతి ఇవ్వాలని ఫిఫా యాజమాన్యాన్ని కోరాడు. అయితే, అందుకు ఫిఫా ఒప్పుకోలేదు. దాంతో లక్షలాది మంది అభిమానుల సమక్షంలో మాట్లాడాలి అనుకున్న ఆయన నిరాశ చెందాడు. జెలెన్‌స్కీ ఫైనల్ మ్యాచ్‌లో వీడియో ద్వారా శాంతి సందేశం ఇవ్వాలని అనుకున్నాడు. అయితే.. వరల్డ్ కప్ మ్యాచ్‌ల సందర్భంగా రాజకీయాలకు సంబంధించిన విషయాలకు చోటివ్వకూడదు అని ఫిఫా అనుకుంది. అందుకనే జెలెన్‌స్కీకి అనుమతి ఇవ్వలేదు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగింది. దాంతో, జెలెన్‌స్కీ ప్రపంచ వేదికల మీద శాంతి సందేశాన్ని వినిపించాడు. తమకు సాయం చేయాలని ప్రపంచ దేశాలు కోరాడు. ఇజ్రాయేల్ పార్లమెంట్‌లో, అమెరికా ఉభయ సభల్లో, జీ 20 సదస్సులో జెలెన్‌స్కీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాంతి సందేశం వినిపించారు. అంతేకాదు ఈ ఏడాది గ్రామీ అవార్డుల వేడుకలో, కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఆయన తన సందేశం తెలియజేశారు.

ఖతర్‌లో నిరసన గళాలు వినిపించకుండా ఫిఫా అన్ని చర్యలు తీసుకుంది. అందులో భాగంగానే ఎల్జీబీటీ మద్దతుదారులను స్టేడియాల్లోకి అనుమతించలేదు. ఆటగాళ్లు ఎవరూ రెయిన్‌బో కలర్ బ్యాడ్జీలు ధరించ వద్దని తేల్చి చెప్పింది. అంతేకాదు మ్యాచ్ సమయంలో తమ దేశ జెండాలు తప్ప ఇతర జెండాలను ప్రదర్శించడం పట్ల నిషేధం విధించింది. రెయిన్ బో కలర్ టీ షర్ట్ వేసుకుని అమెరికా, వేల్స్ జట్ల మ్యాచ్ చూసేందుకు వెళ్లిన గ్రాంట్ వహ్లా అనే అమెరికా జర్నలిస్ట్ సెక్యూరిటీ గార్డు అడ్డుకున్నాడు. ఈ విషయాన్ని గ్రాంట్ ట్విట్టర్ ద్వారా వెల్లడించాడు. విషాదం ఏంటంటే.. రెండు రోజుల తర్వాత అతను గుండెపోటుతో ప్రాణాలు విడిచాడు.

మిరాకిల్ బేబీ.. క్యాన్సర్‌ను జయించిన బ్రిటన్ జంటకు జననం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17:బ్రిటన్‌లో అద్భుతం చోటుచేసుకుంది. క్యాన్సర్‌ను జయించిన దంపతులకు పండంటి బిడ్డ పుట్టింది. ఆ నవజాత శిశువు పూర్తి ఆరోగ్యంతో ఉంది. దాంతో ఆ బేబీని మిరాకిల్ బేబీ అంటున్నారంతా. వొర్‌సెస్టర్ హైర్ ఆస్పత్రిలో బెథనీ అనే మహిళకు బిడ్డ పుట్టింది. బెథనీ దంపతులు బేబీతో ఉన్న ఫొటోలను ఆస్పత్రి యాజమాన్యం ఫేస్‌బుక్‌లో షేర్ చేసింది. 'మిరాకిల్ బేబీ పుట్టింది. బేబీ గర్భంలో ఉండగానే తల్లిదండ్రులు ఇద్దరూ కీమోథెరపీ తీసుకున్నారు. జేమ్స్, బెథనీ ఇద్దరూ క్యాన్సర్ నుంచి కోలుకున్నారు. వాళ్లకు ఇక ట్రీట్మెంట్ అవసరం లేదు' అని ఆ పోస్టులో తెలిపింది.

పోయిన ఏడాది డిసెంబర్‌లో బెథనీ భర్త జేమ్స్ హడ్కిన్ లింఫోమా అనే క్యాన్సర్ వచ్చింది. దాంతో, ట్రీట్మెంట్‌కు ముందే వాళ్లు బిడ్డను కనాలనుకున్నారు. అనుకున్నట్టుగానే బెథనీ ప్రెగ్నెంట్ అయింది. గర్భం దాల్చిన సంతోషంతో ఉన్న బెథనీకి మూడు నెలల్లలోనే పిడుగులాంటి వార్త తెలిసింది. ఆమెకు కూడా నాన్-హడ్కిన్ లింఫోమా ఉన్నట్టు వైద్యులు నిర్ధారించారు. దాంతో ఇద్దరూ కీమోథెరపీ తీసుకోవడం మొదలుపెట్టారు. ఇద్దరూ పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం గురించి ఆందోళన పడేవాళ్లు. అయితే.. వాళ్లు భయపడినట్టు ఏమీ జరగలేదు. బెథనీ ఆరోగ్యంగా ఉన్న బిడ్డకు జన్మనిచ్చింది. దాంతో, ఆ దంపతుల సంతోషానికి అవధులు లేవు.

గర్భంతో ఉన్న మహిళకు నాన్-హడ్కిన్ లింఫోమా రావడం అనేది చాలా అరుదు. నా 25ఏళ్ల కెరీర్‌లో బెథనీ లాంటి వ్యక్తికి ట్రీట్మెంట్ చేయడం ఇదే మొదటిసారి అని సలీం షఫీక్ అనే కన్సల్టెంట్ హెమటాలజిస్ట్ తెలిపాడు.

చర్చిలు, గ్రేవ్‌యార్డుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ : మంత్రి తలసాని

హైదరాబాద్, డిసెంబర్ 17: పేద ప్రజలు కూడా పండుగలను సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రతియేట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని నానత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని చర్చిల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.

నియోజకవర్గ పరిధిలో ఉన్న చర్చిలు, గ్రేవ్ యార్డ్ ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రతి సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా నూతన దుస్తులతో కూడిన గిఫ్ట్ ప్యాక్ లను, విందులను ఏర్పాటుచేసి అండగా ఉంటుందన్నారు.

ఉప్పల్ భాగాయత్ లో రెండు ఎకరాల స్థలంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి, శంఖుస్థాపన చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, చర్చి కమిటీ ప్రతినిధులు ప్రశాంత్, చర్చిల పాదర్ లు ఎడ్వర్డ్ రాజన్, జయరాజ్, రామక్రిష్ణ, రవి కిరణ్, రాకేష్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో అమ్మాయిల రక్షణకు ప్రత్యేక చట్టం : సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, డిసెంబర్ 17: తెలంగాణ ప్రభుత్వం త్వరలో విద్యాసంస్థల్లో అమ్మాయిల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురానుందని హైదరాబాద్ సీపీ ఆనంద్ తెలిపారు. ఓయూ ఠాగూర్ స్టేడియంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక సదస్సు జరిగింది.

కార్యక్రమంలో సీపీ సీవీ ఆనంద్, ఓయూ వీసీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ స్కూల్స్, కాలేజీల్లో అమ్మాయిలపై అఘాయిత్యాల నివారణకు ప్రత్యేక చట్టం తేనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ప్రత్యేక చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకువస్తుందని చెప్పారు. డీపీఏ స్కూల్‌లో జరిగిన ఘటన తర్వాత చట్టంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే స్కూల్స్, కాలేజీల్లో చిన్నారులు, యువతులపై అఘాయిత్యాలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

యాంటీ డ్రగ్స్ కమిటీల మాదిరిగానే ఈ చట్టం పని చేస్తుందన్నారు. దేశంలో మాదక ద్రవ్యాల వినియోగిస్తున్న వారి సంఖ్య 11కోట్లుగా ఉందని తెలిపారు.

పరిస్థితి ఇలాగే కొనసాగితే మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు సైతం మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. దశాబ్ద క్రితం ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా కళాశాలల్లో కమిటీలు వేశామని, కమిటీలతో ఎన్నో మంచి ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు.

ప్రస్తుతం మాదక ద్రవ్యాలను నిరోధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక కమిటీల్లో విద్యార్థులను చేర్చాలన్నారు. గోవా డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, గోవాలో ఉండి హైదరాబాద్‌లో డ్రగ్స్ అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందిస్తున్నాం: మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 17:దయాలసిస్ రోగులకు సేవలందించే విషయంలో రాష్ట్రం ముందుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. దేశంలో సింగిల్ యూజ్ ఫిల్టర్ దయాలసిస్ సిస్టమ్‌ను ప్రభుత్వ దవాఖానల్లో అందుబాటులోకి తీసుకొచ్చిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. గతంలో ఇది కార్పొరేట్ హాస్పిటళ్లకే పరిమితమైందన్నారు.

హైదరాబాద్ నిమ్స్ దవాఖానలోని న్యూరో విభాగంలో రూ.2 కోట్లతో ఏర్పాటుచేసిన అత్యాధునిక వైద్య పరికరాలను మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. వైద్యులు నిత్య విద్యార్థులేనని చెప్పారు. కొత్తగా వస్తున్న మార్పులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో ఆరోగ్యశ్రీ కింద ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా పేద ప్రజలకు సింగిల్ యూజ్ ఫిల్టర్ సిస్టం ద్వారా దయాలసిస్ అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు 10 వేల మందికి డయాలసిస్ చేస్తున్నామని వెల్లడించారు. డయాలసిస్ చేయించుకునేవారికి బస్‌పాస్, పెన్షన్లు, ఉచితంగా మందులు అందిస్తున్నామన్నారు. డయాలసిస్‌పై ప్రభుత్వం ఏటా రూ.100 కోట్లు వెచ్చిస్తున్నదని చెప్పారు.

పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందిస్తున్నామని చెప్పారు. ప్రతిఏటా ఆరోగ్యశ్రీ కింద రూ.1000 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరికరాల కోసం రూ.150 కోట్లు మంజూరు చేశామన్నారు. శుద్ధిచేసిన తాగునీరు అందిస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ప్రాథమిక దశలోనే గుర్తించి రోగాలు రాకుండా చూసుకోవాలన్నారు.

కిడ్నీట్రాన్స్‌ప్లాంటేషన్లు అత్యధికంగా నిమ్స్‌లో జరుగుతున్నాయన్నారు. నిమ్స్‌ను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. దవాఖానలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. వైద్య సిబ్బంది ఓనర్‌షిప్‌తో పనిచేయాలని, పేదలకు మంచి వైద్యం అందించాలని సూచించారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ఎనిమిది మందికి తీవ్ర గాయాలు.. ముగ్గురి పరిస్థితి విషమం..

నిజామాబాద్, డిసెంబర్ 17:నిజామాబాద్ జిల్లా జాతీయ రహదారి 44 జక్రానపల్లి శివార్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.

కారు, ఆటో ఢీకొన్న ఘటనలో నిజామాబాద్ బోర్గంకి చెందిన ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఎనిమిది మందిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

శ్రీ త్యాగరాయగానసభ



ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు

శ్రీ దాస్యం సేనాధిపతి గారు

రచించిన

ఇప్పుడిప్పుడే...

కవితా సంపుటి ఆవిష్కరణ

ఆదివారం 18-12-2022, ఉ॥ 10 గంటలకు

కళా సుబ్బారావు కళావేదిక

శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్.

ముఖ్య అతిథి : డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్.(ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు

అధ్యక్షులు : శ్రీ బైస దేవదాస్, సంపాదకులు నేటినిజం పత్రిక

ప్రత్యేక అతిథి : శ్రీ కళా జనార్దనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ

విశిష్ట అతిథులు : డా॥ అమ్మంగి వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, తొలి కాళోజీ పురస్కార గ్రహీత

ఆచార్య కడారు వీరారెడ్డి, ప్రముఖ కవి పూర్వ ఉపకులపతి, శాతవాహన విశ్వవిద్యాలయం

గౌరవ అతిథి-పుస్తక పరిచయం : శ్రీ మౌనశ్రీ మల్లిక్ ప్రముఖ కవి, సినీ గేయ రచయిత

కృతి స్వీకర్త : శ్రీమతి దాస్యం గీతారాణి

డా॥ ఆర్. ప్రభాకరరావు, I.P.S. (Retd.) అధ్యక్షులు, కిన్నెర — మద్దాళి రఘురామ్ కార్యదర్శి, కిన్నెర — కళాశారద కార్యదర్శి, త్యాగరాయగానసభ

చరిత్రలో నేటినిజం



ఆహార భద్రత కాదు పోషకాహార భద్రత కావాలి

భారత వైద్య ఆరోగ్య శాఖ అధ్యయనాల ప్రకారం 5-ఏండ్ల లోపు బాలల్లో పోషకాహార లోపంతో 33.4 శాతం తక్కువ బరువు (అండర్‌వెయిట్) కలిగి ఉండడం, 34.7 శాతం స్టంటెడ్ గ్రోత్ (వయస్సుకు తగిన ఎత్తు లేకపోవడం) లాంటి సమస్యలతో సతమతం కావడమే కాకుండా 17.3 శాతం వేస్టింగ్ (ఎత్తుకు తగిన బరువు లేకపోవడం) సమస్యలు వెంటాడుతున్నాయి. మరో వైపు 3.4 శాతం పిల్లలు అధిక బరువు (ఓవర్ వెయిట్) సమస్యతో బాధ పడుతున్నారని, వీరి సంఖ్య గత ఐదేళ్లలో 1.3 శాతం పెరిగిందని 'జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (యన్‌యఫ్‌హెచ్‌యస్-5)' నివేదిక ద్వారా తెలుస్తున్నది. 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2021 (జిహెచ్ఐ-2021)' నివేదిక ప్రకారం ఇండియాలో 15.3 శాతం జనాభా పోషకాహార లోప సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించబడింది. బాలురతో పోల్చితే బాలికల్లో పోషకాహార లోప తీవ్రత అధికంగా కనిపిస్తున్నదని అంచనా. దేశ మహిళ, బాలల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నివేదికల ప్రకారం 33 లక్షల భారత బాలలు తీవ్ర పోషకాహార లోప వలలో చిక్కినట్లు తేల్చారు. మహారాష్ట్ర, బీహార్, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో ఈ సమస్య అధికంగా కనిపిస్తున్నట్లు తెలుస్తున్నది. యన్‌యఫ్‌హెచ్‌యస్-4 వివరాలతో పోల్చితే యన్‌యఫ్‌హెచ్ యస్-5 అంచనా ప్రకారం బాలల స్టంటెడ్ గ్రోత్ 38.4 శాతం నుంచి 35.5 శాతం తగ్గడమే కాకుండా వేస్టింగ్ సమస్య కూడా 1.7 శాతం తగ్గిందని విశ్లేషించబడింది.

బాలల్లో పోషకాహారలోపం:

ప్రపంచవ్యాప్తంగా సత్వరమే పోషకాహార భద్రతకు తగు చర్యలు తీసుకోని యెడల బాలల ఆరోగ్యం సంక్షోభంలో పడనుందని హెచ్చరిస్తున్నారు. 2020-22 మధ్య కరోనా కల్లోల కాలంలో అదనంగా 3.6 మిలియన్ల పిల్లలు స్టంటెడ్ గ్రోత్ సమస్యతో, 13.6 మిలియన్ల బాలలు వేస్టింగ్ సమస్య వలయంతో చిక్కుకుంటారని, వీరిలో అదనంగా 2.83 మిలియన్ల పిల్లల మరణాలు కూడా జరిగి ఉండవచ్చని అంచనా వేశారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2022 ప్రకారం 121 ప్రపంచ దేశాల జాబితాలో భారత స్థానం 107 పొందడమే(2021లో 101 దేశాల్లో 121 స్థానం) కాకుండా పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ కన్న వెనుకబడి ఉండడం గమనించారు. 2000 నుంచి నేటి వరకు బాలల పోషకాహార కల్పనలో భారత దేశం కొంత ప్రగతిని సాధించినా, నేటికి అది ఒక ప్రధాన సమస్యగానే మన ముందు నిలబడింది. 2000 ఏడాదిలో పోషకాహారలోపం 18.4 శాతం ఉండగా నేడు 2021లో 15.3 శాతంగా నమోదైంది. 5-ఏండ్ల లోపు బాలల మరణాల రేటు 2000లో 9.2 శాతం, నేడు 3.4 శాతానికి చేరడం కొంత ఊరటను ఇస్తున్నది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2021 విడుదల చేసిన వివరాలు సరైనవి కావని, వాస్తవ విరుద్ధంగా ఉన్నాయని భారత కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించడం కొస మెరుపే కాదు అనుమానించదగిన అంశమని భావించాలి.

పిల్లల్లో రక్తహీనత సమస్య:

పోషకాహారలోపంతో జనించే పలు అనారోగ్యాల్లో రక్తహీనత (ఎనీమియా) అతి ముఖ్యమైంది. 2019-20లో దాదాపు 60 శాతం మంది పట్రణ/గ్రామీణ పిల్లలు రక్తహీనతతో బాధ పడుతున్నట్లు తెలుస్తున్నది. తాజా సర్వే వివరాల ప్రకారం అత్యధికంగా గుజరాత్‌లో 6-59 మాసాల పిల్లలు 79.7 శాతం రక్తహీనతతో సతమతం అవుతున్నారని తెలుస్తున్నది. 2015-16 యన్‌యఫ్‌హెచ్‌యస్-4లో బాలల్లో 58.6 శాతం (పట్టణాల్లో 56 శాతం, గ్రామీణంలో 59.5 శాతం) రక్తహీనత ఉండగా, 2019-20 యన్‌యఫ్‌హెచ్ యస్-5లో 67.1 శాతం (పట్టణాల్లో 64.2 శాతం, గ్రామీణంలో 68.3 శాతం) నమోదైంది. దేశంలోని 9 రాష్ట్రాల్లో రక్తహీనత కలిగిన పిల్లలు (6-59 మాసాల) 70 శాతం దాటగా, కేరళలో అతి తక్కువగా 40 శాతం మంది పిల్లలు ఎనీమియాతో బాధ పడుతున్నారు. లడక్‌లో 92.5 శాతం, గుజరాత్‌లో 79.7 శాతం, యంపీలో 72.7 శాతం, రాజస్థాన్‌లో 71.5 శాతం, బీహార్‌లో 69.4 శాతం, యూపీలో 66.4 శాతం 6-59 మాసాల పిల్లలు అధిక రక్తహీనతతో ఉన్నారని తేలింది.

2040 నాటికైనా సమస్య పరిష్కారమయ్యేనా ?

భారత ప్రజలకు పోషకాహార భద్రత కనీస హక్కు అని ప్రభుత్వాలు భావించాలి. అందరికీ పోషకాహారాన్ని అందించడానికి వ్యవసాయ ఉత్పత్తులు, రవాణ, ప్రజాపంపిణీ వ్యవస్థలను పటిష్ట పరచాలి. సామాజిక భద్రత చర్యల్లో భాగంగా ఆహార సరఫరా, ద్రవ్య వినియోగం, ఆరోగ్య రక్షణ, ఉద్యోగ కల్పన లాంటి అంశాలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పౌర సమాజం సమిష్టిగా కృషి చేయాలి. విపత్తులతో ఆదాయాలు తగ్గడం, ఆహార సరఫరా ఆగి పోవడం, పిల్లలు/మహిళలను అశ్రద్ధ చేయడం లాంటి అనేక అవాంతరాలను చవి చూశాం. 2040 నాటికి భారతంలో పోషకాహార లభ్యత సఫలం కావడానికి రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ ప్రయత్నాలు/పథకాలు అమలు చేయాల్సి ఉంది. మాతాశిశు ఆరోగ్య పరిరక్షణతోనే రేపటి ఆరోగ్యకర దివ్య భవ్య భారతం నిర్మితమవుతుందని నమ్మాలి. పోషకాహారం అందక పోవడం ఒక వైపు, ఆహారాన్ని వ్యర్థం చేయడం మరో వైపు జరుగుతూనే ఉన్నాయి. ఆహార వ్యర్థాలను అరికట్టడం, హరిత గృహ వాయువులను తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని కట్టడి చేయడం, విద్యాలయాల్లో మధ్యాహ్న భోజన వసతులు, సిరి ధాన్యాల అందుబాటు, వైద్య ఆరోగ్య వసతులను ఏర్పాటు చేయడం లాంటివి అమలు పరచాలి. ఆకలిని జయించి, పోషకాహారాన్ని పొంది ఆరోగ్య భారతాన్ని నిర్మించే మహాయజ్ఞంలో అందరం విధిగా భాగస్వాములవుదాం. భూగోళం ఒక్కటే, జీవితం ఒక్కటే, భవిష్యత్తు ఒక్కటే, ప్రాణం ఒక్కటే, చావు ఒక్కటే అని భావించి మన జీవితాలను సుఖమయం చేసుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

బయోలాజికల్ ఈ ఫార్మా పీసీవీ 14 వ్యాక్సిన్‌కు డ్రగ్స్ కంట్రోలర్ అనుమతి

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నగరంలోని బయోలాజికల్ ఈ ఫార్మా సంస్థ ఇవాళ ఓ కీలక ప్రకటన చేసింది. ఆ సంస్థ తయారు చేసిన పీసీవీ14 వ్యాక్సిన్‌కు డ్రగ్స్ కంట్రోలర్ అనుమతి దక్కింది. 14-వాలెంట్ పీడియాట్రిక్ న్యూమోకోకల్ కాంజుగేట్ వ్యాక్సిన్‌ను ఇక నుంచి బీఈ సంస్థ ఇండియాలో ఉత్పత్తి చేయవచ్చు. ఆ వ్యాక్సిన్‌ను దేశంలో కమర్షియల్‌గా వాడేందుకు కూడా బీఈకి అనుమతి వచ్చింది. ఎస్.న్యూమోనియా ఇన్‌ఫెక్షన్ నుంచి పోరాడేందుకు పీసీవీ14 వ్యాక్సిన్ ఇవ్వనున్నారు. మూడు డోసుల్లో ఈ వ్యాక్సిన్ ఇస్తారు. 6, 10, 14 వారాల శిశువులకు ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నారు.

సూరజ్ నగర్ ప్రజల కలనెరవేరింది

-ఎట్టకేలకు డ్రైనేజీ రెండో విడత పనులు ప్రారంభం

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్); బోడుప్పల్ మునిసిపల్ పరిధి లోని సూరజ్ నగర్ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదిరి చూస్తున్న డ్రైనేజీ రెండో విడత పనులకు అనుకున్న సమయం ప్రకారం స్తానిక కార్పోరేటర్ కొత్త గుర్గమ్మ కాలని ప్రెసిడెంట్ రచ్చ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలని ప్రెసిడెంట్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ కాలనీ ఎలక్షన్ సమయం లో మేము కాలనీ ప్రజలకు డిసెంబర్ లోపు 1 టూ 13 వరకు మెయిన్ రోడ్ డ్రైనేజీ వర్క్ కంప్లీట్ చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీ ప్రకారం డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగిందన్నారు.ముఖ్యంగా ఇంత త్వరగా పనులు చేపిస్తున్న మన గౌరవ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ గౌడ్ గారికి సూరజ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు ఉ కొత్త కిషోర్ గౌడ్ కు కృతజ్ఞతలు తిలిపారు. మాకు సహకరించిన కాలనీ వాసులందరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాలని ముఖ్య సలహాదారులు లక్ష్మయ్య నేత, ప్రదాన కార్యదర్శిరవిచంద్ర, కోశాదికారి కపిల్, ఉపాధ్యక్షులు, కిషోర్ యాదవ్, రబ్బని,వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మేయర్ తో పాటు కొత్త కిషోర్ గౌడ్ మరియు కాలనీ గౌరవ సభ్యులు వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేసారు.

ఏపీ ప్రభుత్వ పాఠశాలలో సెమిస్టర్ విధానం..

అమరావతి డిసెంబర్ 17:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రాథమిక విద్యలో సెమిస్టర్ విద్యా విధానం అమలులోకి తెస్తోంది. పాఠ్యపుస్తకాలను కూడా సెమిస్టర్ల వారీగానే విద్యార్థులకు అందజేస్తారు. ఇలా చేయడం ద్వారా పుస్తకాల బరువు భారం చాలావరకు తగ్గుతుంది అంటున్నారు. తొలిసారిగా 1వ తరగతి నుంచి పిల్లలకు వర్క్ బుక్స్ను ప్రవేశపెట్టడంతోపాటు టీచర్స్ హ్యాండ్బుక్ కూడా ఇస్తున్నారు. ఇలా విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.

ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానం తెస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.2023-24 విద్యా సంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ రెండు సెమిస్టర్‌లు, పదో తరగతికి సంబంధించి 2024-25 సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టనున్నారు. ఇక విద్యా సంవత్సరం ప్రారంభంలోనే రెండు సెమిస్టర్‌లకు జగనన్న విద్యా కానుక ద్వారా పుస్తకాలు పంపిణీ చేయనున్నారు.

మహా ప్రస్తానం తరహాలో ఇఎస్ఐ స్మశాన వాటిక అభివృద్ధి

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సనత్ నగర్ లోని హరిశ్చంద్ర ఘాట్ (ఇఎ స్మశాన వాటిక) ను మహా ప్రస్తానం తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

శుక్రవారం సనత్ నగర్ డివిజన్ లోని జెక్ కాలనీలో నూతనంగా నిర్మించిన పార్క్, విద్యుత్ సబ్ స్టేషన్, 1.9 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన సనత్ నగర్ నెహ్రూ పార్క్ సుందరీకరణ, అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హరిశ్చంద్ర ఘాట్ కు ప్రతినిత్యం అంత్యక్రియల కోసం మృతదేహాలు పెద్ద సంఖ్య లో వస్తుంటాయని చెప్పారు.

అక్కడకి వచ్చే వారికి కావాల్సిన సౌకర్యాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి నివేదికను రూపొందించి అందజేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వీలైనంత త్వరలో హరిశ్చంద్ర ఘాట్ ను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జెక్ కాలనీ పార్క్, నెహ్రూ పార్క్ లలో మొత్తం కలియతిరిగి అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.

పులుల ఆవాసాలు, అభయారణ్యంలను ప్రాధాన్యత

-కవాల్ టైగర్ రిజర్వు నుంచి గ్రామాల తరలింపు వేగవంతం

-అన్ని హరితవనాల్లో వందశాతం చిక్కటి పచ్చదనం పెరిగేలా ప్లాంటేషన్

-పూర్తైన అర్బన్ ఫారెస్ట్ పార్కులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు

-అరణ్యభవన్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి సమీక్షా సమావేశం

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రక్షిత అటవీ ప్రాంతాలు, పులుల ఆవాసాలను మరింతగా అభివృద్ధి పరచటం, అడవుల్లో మనుషులు, పెంపుడు జంతువుల ద్వారా తలెత్తే సమస్యలను తగ్గించటమే లక్ష్యంగా పనిచేయాలని అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్నారు. కవాల్ టైగర్ రిజర్వ్ నుంచి గ్రామాల తరలింపు పురోగతి, హరితవనాల్లో వందశాతం మొక్కలు నాటడం, అర్బన్ పార్కుల అభివృద్ధిపై పీసీసీఎఫ్ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో అరణ్యభవన్ లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సమీక్షా సమావేశం నిర్వహించారు. టైగర్ రిజర్వు నుంచి గ్రామాల తరలింపు ప్రక్రియను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రస్తుతం ప్రతిపాదించిన రెండు గ్రామాల (రాంపూర్, మైసంపేట) పునరావాసం ఒక మోడల్ గా ఉండాలని, మిగతా శాఖలతో క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని పనులు పూర్తిచేయాలన్నారు. అన్ని హరితవనాల్లో వందశాతం (సాచురేషన్ బేసిస్ లో) చిక్కటి పచ్చదనం పెంచేలా పెద్ద మొక్కలు నాటాలన్నారు. కోటీ ఎనభై లక్షల మొక్కలు నాటడం లక్ష్యంకాగా ఇప్పటిదాకా సుమారు కోటి మొక్కలు నాటినట్లు అధికారులు తెలిపారు. మిగతా ఎనభై లక్షల మొక్కలను వచ్చే ప్లాంటేషన్ సీజన్ లో దశలవారీగా పూర్తి చేయాలని స్పెషల్ సీఎస్ సూచించారు. హరితనిధి నిధుల ద్వారా అభివృద్ధి చేస్తున్న సెంట్రల్ నర్సరీల పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. వచ్చే సీజన్ కల్లా అన్ని నర్సరీల ఏర్పాటు పూర్తి కావాలని ఆదేశించారు.అర్బన్ ఫారెస్ట్ పార్కులకు అన్ని వర్గాల నుంచి మంచి ప్రశంసలు వస్తున్నాయని, మొత్తం 109 పార్కుల్లో 55 పూర్తికాగా, మరో 54 వివిధ దశల్లో ఉన్నాయని శాంతి కుమారి తెలిపారు. పూర్తయిన ఫారెస్ట్ పార్కులను ప్రజల ఆరోగ్య సందర్శనకు, విద్యార్థులకు పర్యావరణ జ్ఞానం పెరిగేలా జిల్లా అటవీ అధికారులు, సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశానికి అదనపు పీసీసీఎఫ్ వినయ్ కుమార్, డీసీఎఫ్ శాంతారామ్, ఓఎస్డీ శంకరన్, కన్సల్టెంట్ శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు.

మంచిర్యాల జిల్లాలో ఘోరం..కాలి బుదిడైన కుటుంబం

మంచిర్యాల డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మంచిర్యాలలోని మందమర్రి మండలంలోని వెంకటాపూర్ లో శుక్రవారం అర్ధరాత్రి వేళ ఈ ఘోరం చోటు చేసుకుంది. ఇంట్లో నిద్ర పోతున్న వేళ.. అకస్మాత్తుగా మంటలు చెలరేగటం.. వాటిని అదుపులోకి తీసుకురావటంలో సాధ్యం కాకపోవటంతో ఇంట్లో ఉన్న ఆరుగురు కాలి బూడిదయ్యారు.మరణించిన వారిలో ఇంటి యజమాని యాభై ఏళ్ల శివయ్య.. ఆయన సతీమణి పద్మ (45) ఆమె అక్క కుమార్తె మౌనిక.. వారి ఇద్దరు కుమార్తెలు స్వీటీ (4) హిమబిందు (2) సింగరేణి ఉద్యోగి శాంతయ్య ఉన్నట్లుగా చెబుతున్నారు.వేసవిలో అగ్నిప్రమాదాలు విన్నాం. వణికించే చలివేళ.. నిప్పు ఎలా రాజుకుందో కానీ.. మంచిర్యాలలో చోటు చేసుకున్న ఘోర అగ్నిప్రమాదంలో ఏకంగా ఆరుగురు కాలి బూడినైన వైనం షాకింగ్ గా మారింది. పిల్లలతో పడుకున్న కుటుంబం మొత్తం మంటల్లో కాలిపోయిన వైనంపై చుట్టుపక్కల ప్రాంతాల వారు ఒక పట్టాన జీర్ణించుకోలేపోతున్నారు. అగ్నిప్రమాదం చోటు చేసుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది స్పందించినప్పటికీ మంటల్ని మాత్రం అదుపులోకి తీసుకురాలేకపోయినట్లు చెబుతున్నారు. అయితే.. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా? ఇంకేదైనా కారణం ఉందా? అన్న అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంత పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం చోటు చేసుకునే అవకాశం లేదంటున్నారు. ఇదిలా ఉంటే.. అగ్నిప్రమాదం జరిగిన శివయ్యకు ఎవరైనా వ్యక్తిగత ద్వేషంలో ఇదంతా చేశారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.దీనికి కారణం.. శివయ్య సతీమణి పద్మకు వేరే వారితో వివాహేతర సంబంధం ఉందంటున్నారు. ప్రాథమికంగా అందుతున్న సమాచారం గజిబిజిగా ఉందని చెప్పాలి. పూర్తి స్థాయిలో విచారణ జరిపిన తర్వాత అగ్నిప్రమాదం ఎందుకు జరిగింది? ఎలా జరిగింది? దాని వెనుక కారణాల్ని మరింత లోతుగా అధ్యయనం చేసి చెప్పాల్సి ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.

చిరుతను బంధించిన ఫారెస్ట్ అధికారులు..

హైదరాబాద్, డిసెంబర్ 17:తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా గడ్డి పోతారం పారిశ్రామిక వాడలో చిరుత వచ్చిన విషయం తెలిసిందే. హెటీరో పరిశ్రమ ఆవరణలోకి చిరుత రావడంతో చిరుతను చూసిన పరిశ్రమ సిబ్బంది భయంతో పరుగులు తీశారు. ఫారెస్ట్ అధికా రులకు సమాచారమివ్వడంతో ఫారెస్ట్ అధికారులు హెరిటో పరిశ్రమకు చేరుకొని చిరుతను బంధించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు చిరుతను బంధించారు. అనంతరం డీఎఫ్ఓ శ్రీధర్ రావు మాట్లాడుతూ.. చిరుత రెస్క్యూ ఆపరేషన్ లో 30 మంది సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. మొత్తానికి రెస్క్యూ సక్సెస్ అయ్యిందన్నారు. చిరుతకు మత్తు ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత బోన్ లో ఎక్కించి జూకి తరలించినట్లు తెలిపారు.

ప్రత్యేక వివాహ చట్టం కింద వివాహ సమానత్వాన్ని కల్పించాలి

న్యూఢిల్లీ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ప్రత్యేక వివాహ చట్టం కింద వివాహ సమానత్వాన్ని కల్పించాలని కోరుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. షాదన్ ఫరాసత్ అనే న్యాయవాది ఈ పిటిషన్ గురించి సుప్రీంకోర్టు ముందు ప్రస్తావించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు లాయర్ ఫరాసత్ ఈ ప్రస్తావన తీసుకొచ్చారు.ఆ పిటిషన్ గురించి వివరంగా తెలుసుకున్న చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్.. కోర్టు శీతాకాల సెలవులు ఉన్నందున, శీతాకాల సెలవుల అనంతరం ఆ పిటిషన్‌ను విచారణకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఇటీవల కూడా ఒకే జండర్‌కు చెందిన రెండు జంటలు ప్రత్యేక వివాహ చట్టం కింద తమ వివాహాలకు చట్టపరమైన గుర్తింపు కల్పించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.ఆ రెండు వేర్వేరు పిటిషన్‌లను కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ప్రత్యేక వివాహచట్టం కింద వారి వివాహాలకు చట్టపరమైన గుర్తింపు కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొంది. ఈ మేరకు గత నెల 25న ఈ పిటిషన్‌లకు సంబంధించి స్పందన తెలుపాలంటూ కేంద్రానికి నోటీసులు కూడా ఇచ్చింది. దేశవ్యాప్తంగా ఢిల్లీ, కేరళ తదితర హైకోర్టుల్లో సేమ్ సెక్స్ మ్యారేజ్‌కు చట్టబద్ధత కోరుతూ దాఖలైన పిటిషన్‌ల గురించి కూడా సుప్రీంకోర్టు కేంద్రానికి ఇచ్చిన నోటీసులలో పేర్కొన్నది.

అసలైన బీసీ నేస్తం కాంగ్రెస్ పార్టీయే.. తులసీ రెడ్డి

విజయవాడ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అసలైన బీసీ నేస్తం కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తులసీ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నాలుగు బీసీ కమిషన్ల ఏర్పాటు చేయడంతో పాటు కొన్నివేల బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లు స్థాపించామని తెలిపారు. వైసీపీఅధికారంలోకి వచ్చాక సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీలను నమ్మించి మోసం చేస్తున్నారని ఆరోపించారు. 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కో కార్పొరేషన్‌కి చైర్మన్‌ను, 12 మంది డైరెక్టర్లను నియమించడం బాగానే ఉన్నా.. కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోతే వాటి వల్ల ఎవరికి లాభమని ప్రశ్నించారు. గతంలో ఒక కార్పొరేషన్ ఉన్నప్పుడు, లేదంటే మూడు, నాలుగు కార్పొరేషన్లు ఉన్నప్పుడు బీసీ కార్పొరేషన్లకు ఎక్కువ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. 2008లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్పులు ప్రవేశపెట్టారని.. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం పాత వాటికి పేర్లు మార్చి పథకాలను కొనసాగిస్తుందని చెప్పారు. గతంలో ఫీజు రియంబర్స్మెంట్ ఇప్పుడు జగనన్న విద్యా దీవెన, స్కాలర్‌షిప్.. జగనన్న వసతి దీవన అయ్యిందని పేర్కొన్నారు.

స్విగ్గీ ఆర్డర్ లో.. ఈ ఏడాది అతిపెద్ద ఆర్డర్ విలువ రూ.16లక్షలట

హైదరాబాద్, డిసెంబర్ 17:స్విగ్గీ ఆర్డర్ లో ఈ సంవత్సరం వచ్చిన అతిపెద్ద ఆర్డర్ విలువ రూ.16లక్షలట. స్విగ్గీ' తన యూజర్ల నుంచి 2022 ఏడాదిలో వచ్చిన ఆర్డర్లను విశ్లేషించి ఆసక్తికరమైన కొన్ని వివరాలు వెల్లడించింది. అన్నింటిలోకి బిర్యానీని ఎక్కువ మంది ఆర్డర్ చేస్తుండడం తెలిసిందే. ఇన్ స్టా మార్ట్ పేరుతో స్విగ్గీ ఓ గ్రోసరీ ప్లాట్ ఫామ్ ను కూడా నిర్వహిస్తోంది. దానిపై ఈ ఏడాదిలో వచ్చిన అతిపెద్ద ఆర్డర్ విలువ రూ. 16 లక్షలు కావడం గమనార్హం. బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి ఇంత పెద్ద ఆర్డర్ చేశాడు.

అది కూడా గ్రోసరీల కోసం. స్విగ్గీ ఇన్ స్టా మార్ట్ పై ఓ యూజర్ చేసిన అతిపెద్ద ఆర్డర్ ఇదేనట. దీపావళి సమయంలో బెంగళూరుకు చెందిన ఓ యూజర్ స్విగ్గీపై రూ. 75,378 విలువైన ఫుడ్ ఆర్డర్ చేశాడట. పూణెకు చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి తన టీమ్ కోసం బర్గర్లు, ఫ్రైస్ ఆర్డర్ చేయగా, దీని విలువ రూ. 71,229. ఇక స్విగ్గీ ఇన్ స్టా మార్ట్ అతి వేగంగా డెలివరీ చేసిన ఆర్డర్ ఒకటి ఉంది. కస్టమర్ ఆర్డర్ పెట్టిన కేవలం 1.03 నిమిషానికే అతడి చేతిలో డెలివరీ ప్యాక్ పెట్టేసింది. ఇది ఎలా సాధ్యమైందంటే ఇన్ స్టా మార్ట్ స్టోర్ కు కస్టమర్ ఇల్లు కేవలం 50 మీటర్ల దూరంలోనే ఉంది.

లేవీ బియ్యంను సాధ్యమైనంత త్వరితగతిన ఎఫ్సిఐకి చేర వేయాలి

-పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ధాన్యం సేకరణ పూర్తి కావస్తున్నదనీ, లేవీ బియ్యం ను సాధ్యమైనంత త్వరిత గతిన భారత ఆహార సంస్థ కు,పౌర సరఫరాల సంస్థ కు చేర వేయాలనీ పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మల్లేపల్లి పరిధి లో ఉన్న పలు రైస్ మిల్లు లను, వాటిల్లో దిగుమతి చేసుకున్న ధాన్యం ను పరిశీలించారు.ఈ సంధర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. ధాన్యం ను..లెవీ బియ్యం గా ఎప్పటి కప్పుడు ఎగుమతి చేస్తున్న ఘనత దేవరకొండ మిల్లర్ల దే అన్నారు. ఐతే వానాకాలం పంట ధాన్యం కూడా రావడం వల్ల , మిల్లుల్లో ధాన్యం నిల్వలు అధికం అయ్యే అవకాశం ఉందన్నారు.దేవర కొండ మిల్లు ల్లో ఎక్కడెక్కడ ఎంతెంత ధాన్యం ఉంది, ఎంత ధాన్యం లెవీ బియ్యం గా ఎగుమతి చేశారు..అన్న వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతోనే మాచర్ల ఘటన : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి డిసెంబర్ 17:మాచర్ల ఘటన చూసిన తర్వాత ఏపీలో ప్రజాస్వామ్యం బతికుందా అనే అనుమానం ఏర్పడుతోంది దని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. జూలకంటి బ్రహ్మానంద రెడ్డి బలమైన నాయకత్వాన్ని వైసీపీ జీర్ణించుకోలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతోందన్నారు. ముమ్మాటికి ఇది ప్రభుత్వ ప్రోత్సాహంతో జరిగిన అరాచక ఘటనే అన్నారు. మాచర్ల ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరాచక శక్తులు వచ్చే అవకాశం ఉందని, ముందు జాగ్రత్తగానే కార్డన్ సెర్చ్ నిర్వహించామని పల్నాడు ఎస్పీ సెలవిచ్చారు.. ముందే తెలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించి పోలీసులు ఏం సాధించారు అని మండిపడ్డారు. వైసీపీ గూండాలు జీపులెక్కి విధ్వంసం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు, అరాచక శక్తుల ఆగడాలతో మహిళలు, తల్లీబిడ్డలు వంటిళ్లలో దాక్కుని ఏడుస్తున్నా ఊరుకోకుండా విధ్వంసం కొనసాగించారు. ఇలాంటి పరిస్థితులు ఏపీలో చూస్తామని అనుకున్నామా అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ లో ఇలాంటి అరాచక శక్తులను అక్కడి ప్రభుత్వాలు అణిచివేసి ప్రశాంత వాతావరణం తెచ్చాయన్నారు. అన్నపూర్ణ లాంటి ఏపీలో మాత్రం అరాచకాలను ప్రభుత్వమే ప్రోత్సహిస్తుండటం దురదృష్టకరం అన్నారు. ఆఫ్రికా దేశాల్లో కనిపించే ఆటవిక పరిస్థితులు ఏపీలో నెలకొనడం బాధాకరమైన విషయమన్నారు. తెలుగుదేశం పార్టీని అణిచివేయడంతో పాటు వేలాది మంది కార్యకర్తలపై కేసులు బనాయించి వచ్చే ఎన్నికలకు వారిని దూరం చేసే కుట్రలో భాగమే ఈ అరాచక పర్వం అని మండిపడ్డారు. శాంతి భద్రతలతో పాటు అనేక అంశాల్లో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను మూటగట్టుకుందన్నారు. ఇంత జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించడం తగదన్నారు. ప్రశాంత వాతావరణంలో పాలన సాగేలా చూసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

ఓడరేవుల శాస్త్రీయ అధ్యయనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: నౌకాశ్రయాలు, ఓడరేవుల అభివృద్ధిలో అడ్డుకట్టలు, రేవు కట్టలు, కట్టల పునరుద్ధరణ తదితర నిర్మాణాలతో పాటుగా నైకలగమన లోతులను నిర్వహించేందుకు పూడికలు తీయడం వంటివి ఉండవచ్చు. ఈ ప్రాజెక్టులు నిబంధనల ప్రకారం వర్తించే పర్యావరణం, అడవులు డ పర్యావరణ మార్పు మంత్రిత్వ శాఖ (ఎంఒఇఎఫ్‌డసిసి) లేదా రాష్ట్ర కోస్తాతీర జోన్ నిర్వహణ ప్రాధికార సంస్థ (సిజెడ్ ఎంఎ) ర్యావరణ/ తీర ప్రాంత క్రమబద్ధీకరణ జోన్ (సిఆర్‌జెడ్) అనుమతులు పొందవలసి ఉంటుంది. ఎంఒఇఎఫ్‌డసిసి, సిజెడ్ఎంఎ నిర్దేశాల ప్రకారం ప్రాజెక్టుల అభివృద్ధిలో భాగంగా పర్యావరణ ప్రభావ అంచనా (ఇఐఎ), పర్యావరణ నిర్వహణ ప్రణాళిక (ఇఎంపి)ల అధ్యయనాలు చేపట్టవలసి ఉంటుంది. ప్రాజెక్టుల కోసం చేసిన అధ్యయనాల ఆధారంగా, పర్యావరణాన్ని రక్షించడానికి అవసరమైన ఉపశమన చర్యలను చేపడతారు.

అన్ని ప్రధాన ఓడరేవులు ఓడరేవులు, షిప్పింగ్‌డ జలమార్గాల మంత్రిత్వ శాఖ పాలనా నియంత్రణలోకి వస్తాయి.

ఓడరేవుల మౌలిక సదుపాయాల నిర్మాణం అన్నది వివిధ శాస్త్రీయ అధ్యయనాలు – ట్రాంక్విలిటీ స్టడీస్ (స్థిరత అధ్యయనాలు), స్టడీ ఆఫ్ సిల్టేషన్ (ఓండ్రుమట్టి కదలిక పై అధ్యయనాలు), స్టడీ ఆన్ కోస్టల్ ఎరోజన్ (తీరప్రాంత కోత పై అధ్యయనం), లిట్టరొల్ డ్రిఫ్ట్ (చెత్త కదులుతున్న గతి), గణిత నమూనా అధ్యయనాలు, పర్యావరణ ప్రభావ అధ్యయనం తదితర అధ్యయనాలు చేసిన తర్వాత, చట్టబద్ధమైన అనుమతులు పొందిన తర్వాత అంటే పర్యావరణ అనుమతులు డ తీరక్రమబద్ధీకరణ జోన్ అనుమతులు పొందిన తర్వాత జరుగుతాయి.

రేవుల స్థిరమైన అభివృద్ధిని ఖరారు చేసేందుకు మారిటైం ఇండియా విజన్ (ఎంఐవి) 2030ను విడుదల చేశారు. ఇది స్థిరమైన పద్ధతులనను అవలంబించడం ద్వారా పర్యావరణను పరిరక్షణకు రక్షణ కవచంగా ఉంటూ రేవులను అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాన పోర్టులకు పూడిక తీత మార్గదర్శనాలను మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఇది పూడిక తీత ప్రాజెక్టులను వాంఛనీయ విధంగా వనరులను వినియోగిస్తూ, దేశంలోని రేవుల స్థిరమైన అభివృద్ధికి పూడిక తీసిన సామాగ్రిని పునరుపయోగించడాన్ని అమలు చేయడానికి హామీ ఇస్తుంది.

ఈ సమాచారాన్ని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి శ్రీసర్బానంద సోనోవాల్ లోక్‌సభకు సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో ఇచ్చారు.

శ్రీవారి ఆలయంలో సుప్రభాతం స్థానంలో తిరుప్పావై

తిరుపతి డిసెంబర్ 17:ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం నుంచి సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదనను ప్రారంభించారు. జనవరి 14వ తేదీ వరకు తిరుప్పావై పారాయణం కొనసాగుతుందని టీటీడీ వేదపండితులు తెలిపారు. ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థించారని పురాణాలు చెబుతున్నాయని పేర్కొన్నారు.

012 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరని ఆమె వేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారని వెల్లడించారు. నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు స్వామివారికి నివేదిస్తారని తెలిపారు. ఈ సందర్భంలో భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారని అన్నారు. పవిత్ర ధనుర్మాసం సందర్భంగా పెద్దజీయర్ మఠంలో తిరుప్పావై పారాయణం శనివారం ప్రారంభమైంది. పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపే నేవీలోకి ఐఎన్ఎస్ మర్మగోవా యుద్ధ నౌక

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: మర్మగోవా యుద్ధ నౌక.. ఆదివారం నౌకాదళంలోకి చేరనున్నది. ఇది పీ15 బ్రేవర్ క్లాసుకు చెందినది. ఈ నౌకలో అన్ని రకాల ఆయుధాలు, సెన్సార్లు ఉన్నాయి. ఎటువంటి సమయంలోనైనా దీన్ని ఆపరేట్ చేయవచ్చు అని కమాండర్ అన్నల్ శర్మ తెలిపారు. యాంటీ ఎయిర్, యాంటీ సబ్‌మెరైన్ ఆయుధాలు ఈ షిప్‌లో ఉన్నట్లు ఆయన చెప్పారు. మిస్సైల్ వ్యవస్థ కూడా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హిందూ మహాసముద్రంలో రక్షణ, నౌకాదళ సత్తాను పెంచనున్నట్లు ఆయన తెలిపారు.

లఐఎన్ఎస్ మర్మగోవా.. సెకండ్ జనరేషన్‌కు చెందిన స్టీల్త్ గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్. ప్రాజెక్టు 15బీ కింద దీన్ని తయారు చేశారు. ప్రాజెక్టు 15బీ కింద మొత్తం నాలుగు నౌకల కోసం 2011లో కాంట్రాక్టు జరిగింది. అయితే గత ఏడాది ఐఎన్ఎస్ విశాఖపట్టణంను జలప్రవేశం చేశారు. గోవాలోని మర్మగోవా సిటీ పేరును దీనికి పెట్టారు.మర్మగోవా నౌక 163 మీటర్ల పొడుగు, 17 మీటర్ల వెడల్పు ఉంటుంది. ఇది సుమారు 7400 టన్నుల బరువు ఉంటుంది. దీని అత్యధిక వేగం 30 నాట్స్ అని ఇండియన్ నేవీ ఓ ప్రకనటలో తెలిపింది. భారత నౌకాదళానికి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరో దీన్ని డిజైన్ చేసింది. మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ దీన్ని నిర్మించారు. విశాఖపట్టణం, మర్మగోవా, ఇంపాల్, సూరత్ నగరాల పేరు మీద నాలుగు విధ్వంసక యుద్ధ నౌకలను తయారు చేస్తున్న విషయం తెలిసిందే.

ప్రతి రైతుకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మెదక్, డిసెంబర్ 17: నేటినిజం (ప్రతినిధి): మండల కేంద్రమైన జిన్నారంలో సర్వే నెంబర్ 1 భూమి సేకరణ అంశంపై శనివారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులు, అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు అయ్యే తరుణంలో భూ సేకరణ చేయడం అత్యంత సహజమని తెలిపారు.

ఈ నేపథ్యంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం చట్ట ప్రకారం పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించడంతోపాటు వారికి అండగా నిలుస్తోందని అన్నారు. సర్వేనెంబర్ 1 లో గల అసైన్డ్ పట్టా గలిగిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగబోదని తెలిపారు. హెచ్ఎండీఏకు పూర్తి స్థాయిలో భూములు అప్పగించిన రైతులకు, హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో చేపట్టబోయే లే అవుట్ లో 600 గజాల స్థలాన్ని పూర్తిస్థాయి యాజమాన్య హక్కులతో రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రయ విక్రయాలు చేసుకునే అధికారం సైతం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా భూమికి బదులు భూమి కోరుతున్న రైతులకు అదే సర్వే నంబర్లు భూమిని కేటాయించాలని రైతులు విజ్ఞప్తి చేయగా, ఇందుకు ఎమ్మెల్యే జీఎంఆర్ సానుకూలంగా స్పందించి ఆ దిశలో పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. భూ సేకరణ అంశంలో రైతులు అయోమయానికి గురికావద్దని, ప్రతి రైతుకు న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు పనిచేస్తున్నారని సూచించారు. నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు అయితే స్థానికంగా భూమి విలువలు పెరగడంతోపాటు యువతకి ఉపాధి అవకాశాలు విరివిగా లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు వెలిబుచ్చిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆర్డిఓ నగేష్, ఎమ్మార్వో దశరథ్ సింగ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రష్యా-ఉక్రెయిన్ వార్ ముగియాలంటే రెండే మార్గాలు

-రష్యా అధ్యక్షుడు పుతిన్ సలహాదారుడు సంచలన వ్యాఖ్యలు

న్యూ డిల్లీ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రష్యా-ఉక్రెయిన్ వార్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభం కాగా నేటికీ కొనసాగుతూనే ఉంది. గత వది నెలలుగా యుద్ధం నిరాటకంగా కొనసాగుతుండటం ప్రపంచ దేశాలను కలవరపాటుకు గురి చేస్తోంది. రెండు దేశాల మధ్య యుద్ధం ఎక్కడ అంతర్జాతీయ యుద్ధానికి దారి తీస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే ప్రపంచ దేశాలు ఆందోళనకు గురయ్యేలా రష్యా అధ్యక్షుడు పుతిన్ సలహాదారుడు అలెగ్జాండర్ దుగిన్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా-ఉక్రెయిన్ వార్ ముగియాలంటే రెండు దారులున్నాయని తెలిపారు. ఒకటి ఈ యుద్ధంలో మాస్కో విజయం సాధించడం ద్వారా యుద్ధం ముగుస్తుందని తెలిపారు.

ఈ క్రమంలోనే ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని ఆపేందుకు తొలుత ఐరాస గట్టి ప్రయత్నాలు చేసింది. అయితే రష్యా దూకుడుగా వెళ్లడంతో యుద్ధం అనివార్యమైంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ మద్దతుగా అమెరికా సహా నాటో దళాలు నేరుగా యుద్ధంలోకి దిగేందుకు యత్నించాయి. అయితే అమెరికా యుద్ధంలోకి దిగితే రష్యాకు మద్దతుగా మరికొన్ని దేశాలు అండగా నిలిచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే అమెరికా.. నాటో దళాలు యుద్ధంలోకి దిగకుండా అన్ని దేశాలు ఐక్యంగా కట్టడి చేశారు. దీంతో యుద్ధం రష్యా-ఉక్రెయిన్ మధ్యే ఎడతెరిపి లేకుండా కొనసాగుతోంది. ప్రస్తుత శీతాకాల సీజన్లో యుద్ధం ఇరుదేశాలకు కత్తి మీద సాములా మారింది. సైనికులు ఓవైపు చలిపులితో ప్రాణాలను కాపాడుకుంటూనే మరోవైపు యద్ధం సాగించాల్సి వస్తోంది. ఈ కాలంలో ఆహారం.. ఇంధనం అనేది ఎక్కువగా సైనికులకు.. పౌరులకు అవసరం పడుతుంది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ చమురు కేంద్రాలు.. ఆహార వ్యవస్థపై రష్యా మూకుమ్మడి దాడి చేస్తుంది. ఈ దాడిని తిప్పికొట్టే ప్రయత్నంలో ఇరుదేశాల సైనికులు వేలాది అమరులవుతున్నారు. ఇరుదేశాల అధ్యక్షులు ఎవరికి వారు యుద్ధంలో పైచేయి సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు.దీంతోవేలాది మంది పౌరులు.. లక్షలాది మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. పుతిన్.. జెలన్ స్కీ ఇద్దరు కూడా యుద్ధాన్ని ఆత్మగౌరవ.. దేశ రక్షణ సమస్యగా భావిస్తుండటంతో ఎవరూ వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాల మధ్య వార్ ఇప్పట్లో ముగిసే అవకాశం లేదని అంతర్జాతీయ మీడియా సైతం వెల్లడిస్తోంది. రెండోది ప్రపంచ సర్వనాశనం అవడం ద్వారా వార్ ముగిసే అవకాశం ఉందంటూ వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ప్రస్తుతం యుద్ధం ఏక ధ్రువ ప్రపంచానికి వ్యతిరేకంగా.. బహుళ ధ్రువ ప్రపంచం దిశగా సాగుతోం దన్నారు. ఈ యుద్ధం రష్యా.. ఉక్రెయిన్.. ఐరోపాల కోసమో.. పశ్చిమ దేశాల వ్యతిరేకంగానో కాదన్నారు.ఆధిపత్యానికి వ్యతిరేకమైన మానవత్వం కోసమని వెల్లడించడం చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని రోజులుగా రష్యా ఉక్రెయిన్ పై అణ్వస్త్ర దాడి చేయబోతుందని అంతర్జాతీయ వార్తలు వస్తున్న నేపథ్యంలోనే పుతిన్ సలహాదారుడు యుద్ధం ముగింపుపై కీలక వ్యాఖ్యలు చేయడం ప్రపంచ దేశాలను కలవరానికి గురి చేస్తున్నాయి. మరోవైపు రష్యా ఉక్రెయిన్ పై గెలువడం అంత ఈజీగా కన్పించడం లేదు.

దోపిడీ కేసులో ఇద్దరి అరెస్ట్ - పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి

-35 గ్రాముల బంగారం స్వాధీనం

-కారు, ద్విచక్ర వాహనంతో పాటు సెల్ ఫోన్లు సీజ్

కరీంనగర్, డిసెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): జల్సాలకు అలవాటు పడి దోపిడీకి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు పెద్దపల్లి ఏసిపి సారంగపాణి పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి మండలం గుర్రాంపల్లిలో ఈనెల 15న రాత్రి 8 గంటల సమయంలో గ్రామానికి చెందిన వంగల శేషమ్మ (70) ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్రాంపల్లికి చెందిన మందల రంజిత్ రెడ్డి, గోదావరిఖని 5 ఇంక్లైన్ కు చెందిన వీరబోయిన మధుకర్ యాదవ్ లు శేషమ్మ తలపై దిండు వుంచి ఎలక్ట్రికల్ వైర్ ను మెడకు బిగించి మెడలో ఉన్న మూడున్నర తులాల రెండు బంగారు గొలుసులు, ఇంట్లో ఉన్న 28 వేల రూపాయల నగదును అపహరించుకు పోయారన్నారు. కేసు నమోదు చేసి పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్ దర్యాప్తు ప్రారంభించారన్నారు. నిందితులు జలసాలకు అలవాటు పడి గ్రామానికి చెందిన మహిళల నుండి బంగారం దోచుకోవాలని పన్నాగం పన్ని దోపిడీకి పాల్పడ్డారన్నారు. వారం రోజుల క్రితం ఒకసారి ప్రయత్నించగా బాధితురాలు ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఉన్న విషయాన్ని గమనించి వెళ్లిపోయా రన్నారు. గురువారం రాత్రి గోదా వరిఖని నుండి మధుకర్ యాదవ్ కారులో గుర్రాంపల్లి కి రాగా గ్రామ శివారులో కారు ఉంచి రంజిత్ రెడ్డి ద్విచక్ర వాహనంపై వెళ్లార న్నారు. బాధితురాలి ఇంటి వెనకాల ద్విచక్ర వాహనాన్ని ఉంచి ఇంట్లోకి వెళ్లి శేషమ్మ మెడలో నుండి బంగారు గొలుసులు, నగదు అపహరించుకుని పారిపోయారన్నారు. దర్యాప్తులో భాగ ంగా సాంకేతిక పరిజ్ఞానం ఉప యోగి ంచి బంగారు నగలను అమ్మేం దుకు వస్తున్న రంజిత్ రెడ్డి, మధుకర్ యాద వులను శనివారం ఉదయం కూనారం రైల్వే గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నా మన్నారు. నిందితుల వద్ద నుండి 35 గ్రాముల బంగారం, 24,450 రూపాయల నగదు, ద్విచక్ర వాహనం, కారుతోపాటు మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామ న్నారు. దోపిడీ కేసును చేదించిన పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ లు సహదేవ్ సింగ్, మౌనిక సిబ్బంది దుబాసి రమేష్ లను ఏసిపి అభినందించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పెన్షన్‌లు : ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల , డిసెంబర్ 17: దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో పెన్షన్లు అమలు అవుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పెన్షనర్ల డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మహిళలకు, వృద్ధులకు, వితంతువులకు ,దివ్యాంగులకు అత్యధికంగా ఆసరా పింఛన్లు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

హెల్త్ కార్డ్ ఉన్న వారికి వైద్యసేవలందించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు. బాధితులకు వైద్యపరంగా సేవలందించేందుకు అందుబాటులో ఉంటానని వెల్లడించారు. పెన్షనర్స్ భవనములో ఆడిటోరియం నిర్మాణానికి ఐదు లక్షల నిధులు మంజూరు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గంగ రాజం, అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,కార్యదర్శి రవీందర్, క్యాషియర్ మల్లికార్జున్,యూనిట్ 1,2 అధ్యక్షులు రవీందర్,బాల మురళి కృష్ణ, స్టేట్ కౌన్సిలర్ అశోక్ రావు పాల్గొన్నారు.

పార్టీని నాశనం చేసే కుట్ర జరుగుతోంది.. సేవ్ కాంగ్రెస్ - నినదించిన పార్టీ సీనియర్ నేతలు

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై ఆ పార్టీ సీనియర్ నేతలు మండిపడుతున్నారు. సేవ్ కాంగ్రెస్ నినాదాన్ని సీనియర్లు ఎత్తుకున్నారు. పార్టీని నాశనం చేసే కుట్ర జరుగుతోందని సీనియర్లు మండిపడుతున్నారు. అసలు కాంగ్రెస్ తామేనని సీనియర్లు ప్రకటించుకున్నారు.పీసీసీ కమిటీల తీరుపై భట్టి విక్రమార్క ఇంట్లో మధుయాష్కీ, జగ్గారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశం జరుగుతుండగా భట్టి విక్రమార్కకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ చేశారు. మేమంతా మీ వెంటే ఉంటామని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వలస వచ్చిన నేతలతో పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. ఈ ఎపిసోడ్‌లో తాను తీవ్ర మనస్తాపానికి గురయ్యాను అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో పుట్టి, పెరిగి.. భావజాలం నమ్మిన అనేక మందికి కమిటీల ఏర్పాటులో నష్టం జరిగింది. తనను చాలా మంది పర్సనల్‌గా వచ్చి కలుస్తున్నారని పేర్కొన్నారు. అసలైన కాంగ్రెస్ నాయకులకు నష్టం జరగడంతో తాను కూడా మనస్తాపానికి గురయ్యాను అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన లిటిల్ ఫ్లవర్ పాఠశాల

ములుగు , డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): జాతీయస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులను శనివారం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా అభినందించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని భోపాల్ లో జరిగిన జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్షిప్ 2022లో భాగంగా ఇండియన్ కబడ్డీ ఫెడరేషన్ నిర్వహించిన కబడ్డీ పోటీలలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు హెచ్ సత్య, అభిలాష్, సిద్ధార్థ, మణికాంత్, నిశాంత్, సాయి వర్ధన్, కమలాకాంత్, రామకృష్ణ, హర్షిత్, శివమణి. తెలంగాణ రాష్ట్రం తరుపున పోటీలో పాల్గొని ఫైనల్ లో మధ్యప్రదేశ్ రాష్ట్రంతో తలపడి ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ తస్లీమా మాట్లాడారు. పి ఈ టి బస్వోజు రమణాచారి కృషితో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరచడం అభినందనీయం అన్నారు. మరిన్ని పోటీలలో పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ సిస్టర్ రేజీ చాకో ,ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జ్యోతి తోట ,సిస్టర్ గ్రేస్, సిస్టర్ సోలి, రహీమా, లక్ష్మణ్ ,మధుసూదన చారి , మాధవి, పద్మ, నరసింహారావు, ప్రియాంక, హైమావతి ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇతర దేశాల భూ భాగాలు మాకొద్దు.. ప్రపంచ సంక్షేమం మా కర్తవ్యం.. రాజ్ నాథ్ సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 17:తమకు ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకోవాలనే ఆలోచన లేదని స్పష్టం చేశారు భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ .. సరిహద్దుల్లో అనునిత్యం ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్న చైనాను ఉద్దేశించి రాజ్ నాథ్ పరోక్ష విమర్శలు గుప్పించారు. వాస్తవాల ఆధారంగా ఎవరైనా మాట్లాడాలని? అవాస్తవాలను ప్రచారం చేస్తూ రాజకీయాలు చేయడం సరికాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్ష విమర్శలు గుప్పించారు.. ప్రపంచంలో అంత్యంత శక్తిమంతమైన దేశంగా ఎదగాలని తాము కోరుకోవడం లేదని? ప్రపంచ సంక్షేమం కోసం పని చేయాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.

ఢిల్లీలో జరిగిన ఫిక్కీ 95వ వార్షిక సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాల్వాన్ అయినా, తవాంగ్ అయినా మన సైనిక బలగాలు శౌర్యపరాక్రమాలను నిరూపించుకుంటున్నాయన్నారు. వారు ప్రదర్శిస్తున్న ధైర్య, సాహసాలు ప్రశంసనీయమని కొనియాడారు. వారిని ఎంత ప్రశంసించినా తక్కువేనన్నారు. ప్రతిపక్షాల ఉద్దేశాలు ఏమిటో తాము ఎప్పుడూ ప్రశ్నించలేదని, వారి విధానాలనే ప్రశ్నిస్తున్నామని అన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

హైదరాబాద్, డిసెంబర్ 17: ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని, నీటిని వృథా చేయకుండా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రజలకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని 48వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ నల్లాలకు బిగించిన ట్యాప్‌లను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరందించాలన్న సంకల్పంతో వేల కోట్లు వెచ్చించి మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. నీరు వృథా కాకుండా ప్రజావసరాలకు అనుగుణంగా నల్లాలు నిర్మిస్తున్న మున్సిపల్ పాలకులు, అధికారులను అభినందించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రవిష్ణు, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, డీఈ సాయిలక్ష్మి, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, జావీద్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు నూనె రవికుమార్, నాయకులు నవీన్, నాగుల్‌మీరా, వెంకన్న, వెంకటేశ్వర్లు, సైదులు, తిరుపతమ్మ పాల్గొన్నారు.

: మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన సీపీఎం మండల నాయకుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి దుర్గమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గ్రామానికి వెళ్లి దుర్గమ్మ మృత దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లును పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ దొండరామరాజు, అలిగ్జాండర్, ఎంపీటీసీ టీ సైదులు, మాజీ ఎంపీటీసీ లింగయ్య, శాబొద్దీన్, బీఆర్ఎస్ గ్రామ శాఖాధ్యక్షుడు వీరయ్య, నాయకుడు మట్టయ్య పాల్గొన్నారు.

తెలంగాణలో గ్రామీణ రోడ్లకు మహర్దశ : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, డిసెంబర్ 17(నేటినిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో తెలంగాణలో గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నుంచి ఎలాగందల్ గ్రామాల మధ్య రూ. 90 కోట్లతో నిర్మిస్తున్న బీటీ, బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు కరీంనగర్ జిల్లా అభివృద్ధిని పట్టించుకోక అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఎలగందల్ ప్రజల చిరకాల కోరికను తెలంగాణ ప్రభుత్వం తీర్చిందని పేర్కొన్నారు.

రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఖిల్లా చరిత్రను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తెలంగాణలో సంపదను దోచుకునేందుకు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కన్నేశారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు, ప్రజలు ఆనందంగా ఉండడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

ములుగు , డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తుండగా ఏటూరునాగారం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న కుమార్ విధులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా గైరుహాజరు కావడంతో జిల్లా చైర్మన్ కుసుమ జగదీష్ గారు సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఉద్యోగం చేయలేకపోతే ఏదైనా ఉద్యోగం చేసుకుని ఇంట్లో కూర్చో వాలి గాని డ్యూటీకి రాకుండా కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎటుపోయాడని వెంటనే జడ్పీ సీఈఓ కు ఫోన్ చేసి వాకాబు చేయగా

సీఈఓ నాకు ఎటువంటి లీవ్ లెటర్ పంపలేదు కేవలం చరవాణిలో సందేశం మాత్రమే పెట్టాడని ఆమె సమాధానం చెప్పారు దీంతో ఆగ్రహానికి గురైన జడ్పీ చైర్మన్ ప్రజలకు సేవ చేయలేని ఇలాంటి అధికారులు తప్పించి వేరే అధికారులను నియమించాల్సిందిగా సదురు అధికారినిని కోరారు మరియు ప్రజల కోరిక మేరకు రెగ్యులర్ అధికారిని నియమించాల్సిందిగా ఆదేశించారు ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ గారితో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొరిక గోవింద నాయక్ గారు జిల్లా కోఆప్షన్ ఎండి వలియాబీ సలీం గారు రైతుబంధు సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య గారుఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య గారు

ఎంపీటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు గారు

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ గారు.సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి గారు. కునూర్ మహేష్ గౌడ్ గారు.ఎండి ఖాజా పాషా గారు.సయ్యద్ సర్దార్ పాషా గారు.జాడి. బోజారావు.కందగట్ల శ్రీనివాస్ లొట్ట పెట్టల రాజేష్. తదితరులు ఉన్నారు

బండి సంజయ్‌కు దమ్ముంటే రేపు భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు రావాలి

–తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సవాల్

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు దమ్ముంటే రేపు ఉదయం 10 గంటలకు భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు రావాలని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సవాల్ విసిరారు. భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా కర్ణాటక కేసుపై ప్రమాణం చేద్దామని చెప్పారు. దమ్ముంటే సంజయ్ తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. ఈడీ, సీబీఐ దాడులకు భయపడం అని రోహిత్ రెడ్డి తేల్చిచెప్పారు. ఇవాళ ఉదయం భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ కోసం అనుక్షణం పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో బీజేపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. ఈడీ నోటీసులు చూసి లాయర్లే ఆశ్చర్యపోతున్నారు. ఈడీ నోటీసుల్లో తన వ్యక్తిగత బయోడేటా మాత్రమే అడిగారని తెలిపారు. తన బయోడేటా పబ్లిక్ డొమైన్లో దొరుకుతుంది. దానికి నోటీసులు ఇవ్వాలా? అని అడిగారు. న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందన్నారు. ఈడీ నోటీసులపై న్యాయపోరాటం చేస్తాం. తప్పుడు ఆరోపణలు చేయడం బీజేపీ నాయకులకు అలవాటుగా మారిందని రోహిత్ రెడ్డి ధ్వజమెత్తారు.

తెలంగాణ రచయితల సంఘం

ఆహ్వానం

24.12.2022 శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం మొదటి అంతస్తు హాలు, బాగ్ లింగంపల్లి, హైదరాబాదు.

తెలుగుభాష - ఆధిపత్యాలు

సదస్సు

ఆహ్వానం : కందుకూరి శ్రీరాములు
తెరసం జంట నగరాల శాఖాధ్యక్షులు

అధ్యక్షత : డా. నాళేశ్వరం శంకరం
తెరసం రాష్ట్ర అధ్యక్షులు

ప్రస్తావన : డా. వి. శంకర్
తెరసం రాష్ట్రప్రధాన కార్యదర్శి

ప్రసంగాలు :

1. తెలుగుభాష-సాహిత్య ప్రభావం
ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
ప్రముఖ సాహిత్య విమర్శకులు
2. తెలుగు-వివిధ భాషలు-ఆధిపత్యాలు
డా. నలిమెల భాస్కర్
ప్రముఖ భాషావేత్త
3. తెలుగుభాష-ప్రసార మాధ్యమాలు-ప్రభావాలు
డా. కె. శ్రీనివాస్
సంపాదకులు, ఆంధ్రజ్యోతి
4. భాషాధిపత్యాలు-ఉద్యమాలు-తెలుగు
డా. నందిని సిధారెడ్డి
ప్రముఖ కవి

మీరు తప్పక రావాలని మనవి.

--- తెలంగాణ రచయితల సంఘం

సిలిండర్ పేలిన ఘటనలో 32మంది మృతి.. మృతుల కుటుంబాలకి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్ 17:ఓ వివాహ వేడుకలో సిలిండర్ లు పేలిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 32కి చేరుకుంది. ఈ ఘటన రాజస్థాన్ షేర్ ఘర్ లో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులకు రూ.25 లక్షలు, మృతుల బంధువులకు రూ.50 లక్షల పరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటన ఇప్పుడు రాజస్థాన్ లో రాజకీయంగా బీజేపీ–కాంగ్రెస్ ల మధ్య మరో పోరుకు తెరలేపింది. డిసెంబర్ 8 న విషాదం సంభవించిన భంగ్రా గ్రామాన్ని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ఇంకా సందర్శించలేదని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకుడు రాజేంద్ర సింగ్ రాథోడ్ ఆయనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని 'భారత్ జోడో యాత్ర' 100 రోజుల సందర్భంగా జైపూర్ లో నిర్వహించిన సంగీత కచేరీని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గెహ్లోట్, పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. షేర్ గఢ్ సబ్ డివిజన్ లోని భంగ్రాలో సిలిండర్ పేలుడు సంభవించి 50 మందికి పైగా గాయపడ్డారు. శుక్రవారం ఎంజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందడంతో ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 32కు చేరుకుందని అధికారులు తెలిపారు. 'రాష్ట్రంలో ఇలాంటి దారుణమైన సంఘటన జరిగింది. 32 మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ బాధితుల కోసం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడానికి, సంఘటనా స్థలాన్ని సందర్శించడానికి బదులు, రాష్ట్ర ప్రభుత్వం సంబరాల్లో మునిగిపోయి గాయాన్ని అవమానపరుస్తోంది అని రాథోడ్ అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఉప నాయకుడు రాథోర్ గురువారం జోధ్‌పూర్ చేరుకుని ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి మార్చురీ వెలుపల నిరసన వ్యక్తం చేస్తున్న కొంతమందిని కూడా ఆయన కలుసుకున్నారు.గ్యాస్ కంపెనీపై క్రిమినల్ నిర్లక్ష్యం కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించకపోవడంపై ఆయన ఖండించారు, కంపెనీ లేదా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నష్టపరిహారాన్ని ప్రకటించలేదని ఆయన అన్నారు. బాధిత కుటుంబాలకు గ్యాస్ కంపెనీ నుంచి కోటి రూపాయల పరిహారం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.20 కోట్ల ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన మద్దతు పిలుపు మేరకు, కమ్యూనిటీకి చెందిన కొందరు వ్యక్తులు రూ.53 లక్షల నిధిని ప్రకటించగా, రాథోడ్ స్వయంగా బాధితుల కోసం రూ .11 లక్షలు విరాళంగా ప్రకటించారు. రాథోడ్ తో పాటు రాష్ట్ర బీజేపీ చీఫ్ సతీష్ పూనియా కూడా ఆసుపత్రిని, గ్రామాన్ని సందర్శించారు. మరోవైపు, ఉద్యోగాలు, రూ .50 లక్షల పరిహారంతో సహా వారి డిమాండ్లు నెరవేరే వరకు మృతదేహాలను అంతిమ కర్మలకు స్వీకరించడానికి గ్రామస్తులు, బాధితుల బంధువులు నిరాకరించారు.

తనపై జరిగిన ఐటీ దాడి మూడోసారి కావడంతో హ్యాట్రిక్‌గా భావిస్తున్నా

–ఐటీ దాడులపై మంత్రి మల్లారెడ్డి సంచలన కామెంట్స్

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఏది చేసినా కామెడీయే.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన మల్లారెడ్డికి కష్టం సుఖం తెలుసు. అందుకే దేశంలోనే అతిపెద్దఐటీ దాడి తనపైనే జరిగిందని.. అది కూడా రికార్డ్ అని గర్వంగా చెప్పుకోవడం విశేషం. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయలోని సీఎంఆర్ గ్రూప్స్ ఆడిటోరియంలో అంతర్జాతీయ నదన్స ప్రారంభోత్సవంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. తనపై ఐటీవల జరిగిన ఐటీ దాడి మూడోసారి కావడంతో హ్యాట్రిక్ గా భావిస్తున్నానని అన్నారు. తాను పాల వ్యాపారంనుంచి మంత్రి స్థాయికి ఎదిగానని. అందుకు ఎంతో కష్టపడ్డానని చెప్పుకున్నారు. తన విద్యాసంస్థల్లో పదివేల మంది అధ్యాపకులు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని.. మన ప్రయత్నం చేస్తే ఏదైనా సాధించవచ్చని.. అందుకు డిగ్రీలు అవసరం లేదని.. లక్ష్యం ఉంటే చాలని మంత్రి మల్లారెడ్డి నీతిసుత్రాలు వల్లించారు.

ఇటీవల మల్లారెడ్డి మాట్లాడుతూ తన మెడికల్ కాలేజీల్లో డొనేషన్ సీట్లే లేవని.. అన్నీ ఆన్ లైన్ అడ్మిషన్ సీట్లేనని మల్లారెడ్డి క్లారిటీ ఇచ్చారు. తన కొడుకు సీటు కావాలన్నా నేను ఇవ్వలేదన్నారు. నేను భూమి అమ్మి కొడుకును ఎంబీబీఎస్ చేయించానని.. నాపై ఐటీ దాడులు చేసినా అసలు భయపడేది లేదన్నారు. 400 మంది ఐటీ అధికారులు వచ్చి వాళ్ల పని వాళ్లు చేసుకొని వెళ్లారన్నారు. ఐటీ దాడుల్లో ఏమీ దొరక్కపోవడంతో అధికారులు నాపై నిరాధారమైన ఆరోపణలు చేసి వెళ్లారని మల్లారెడ్డి విమర్శించారు జీవితంలో సాధించాలంటే.. ప్రేమ ఫ్రెండ్ షిప్ లాంటి వాటికి దూరంగా ఉండాలని.. కొన్ని సాధించాలంటే కొన్నింటిని వదులుకోవాల్సిందేనని తెలిపారు. తనంత అదృష్టవంతుడు ఎవరూ లేరని.. కలలను నిజం చేసుకున్నానంటూ తెలిపారు. భూమి అమ్మి కొడుకును డాక్టర్ చదువు చదివించానని.. ఆ తర్వాత ఎమ్మెల్యే ఎంపీ మంత్రి అయ్యానని చెప్పారు. తాను ఏది ఉన్నా ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతానని.. మనసులో ఏమీ దాచుకోనని మల్లారెడ్డి తెలిపారు.ఇటీవల మల్లారెడ్డిపై రెండు రోజుల పాటు ఐటీ మెరుపు దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో కోట్ల నగదుతోపాటు పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విద్యాసంస్థల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్టు ప్రాథమికంగా గుర్తించాయి. ప్రభుత్వ రాయితీలతో సొసైటీ కింద నడుస్తున్న మల్లారెడ్డి విద్యాసంస్థల్లో నిర్దేశించిన ఫీజు కంటే ఎక్కువ మొత్తాలు వసూలు చేసినట్టు గుర్తించారు. అదనంగా వసూలు చేసిన మొత్తాలను నగదు రూపంలో తీసుకున్నట్టు ఆధారాలు సేకరించినట్టు ఐటీ వర్గాలు తెలిపాయి.అనధికారికంగా లెక్కల్లో చూపకుండా నగదు రూపంలో వసూలు చేసిన మొత్తాలను స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు మల్లారెడ్డి–నారాయణ ఆస్పత్రి కోసం వెచ్చించినట్టు పేర్కొన్నారు. సోదాల్లో రూ.6 కోట్ల నగదు బంగారం స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. ఈ క్రమంలోనే మల్లారెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

తమ స్వార్థం కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలపై ప్రజలు ఆధారపడొద్దు

–పాస్టర్ బ్రదర్ అనిల్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్):తాజాగా షర్మిల భర్త.. జగన్ బావ అయిన పాస్టర్ బ్రదర్ అనిల్ కుమార్ నోటి నుంచి వచ్చిన మాటలు ఇప్పుడు సంచలనంగా మారాయి.ఓవైపు తన బావమరిది ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల పేరుతో మోత మోగిపోతున్న వేళ.. ఆయన ఆ పథకాలపై కీలక వ్యాఖ్యలు చేయటం గమనార్హం. ''తమ స్వార్థం కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలపై ప్రజలు ఆధారపడొద్దు'' అంటూ ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు.. ఆయన నోటి నుంచి ఆసక్తికరమైన మాట వచ్చింది. 'దేవుడి పథకాలు వేరుగా ఉంటాయి' అంటూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి.. ఆయన సోదరి షర్మిల కుటుంబానికి మధ్య గ్యాప్ ఉందన్న విషయం ఈ మధ్యన తరచూ వినిపిస్తోంది. ఈ వాదనకు బలం చేకూరేలా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.ఒకప్పుడు అన్న కోసం దేనికైనా సిద్ధమన్నట్లుగా వ్యవహరించటమే కాదు.. అవినీతి ఆరోపణల కేసులు.. ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించిన కేసుల్లో జైలుకు వెళ్లిన వేళ.. అన్న పార్టీని కంటికి రెప్పలా చూసుకోవటమే కాదు.. పార్టీ ఇమేజ్ పెరిగేందుకు షర్మిల చేసిన ప్రయత్నాలు అన్ని ఇన్ని కావు.తర్వాతి కాలంలో అన్న జగన్ తో విభేదాలు పెరిగిపోవటంతో తెలం గాణలో సొంత రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన షర్మిల.. ఇప్పుడు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ అధికారపక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా విశాఖ జిల్లా భీమిలి మండలంలో జరిగిన క్రిస్మస్ కార్యక్రమానికి హాజరైన ఆయన నోటి నుంచి కాస్త భిన్నమైన వ్యాఖ్యలు వచ్చాయి. ''ఈ రాష్ట్రంలో కాకుండా పక్క రాష్ట్రాల్లో పుట్టినా బాగుణ్ణనే భావన ప్రజల్లో ఏర్పడింది" అన్న సంచలన వ్యాఖ్య బ్రదర్ అనిల్ కుమార్ నోటి నుంచి వచ్చాయి.అయితే.. ఎవరి పేరును ప్రస్తావించకుండా చేసిన ఆయన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. గత ఏడాది ఇదే చోటుకు వచ్చిన సందర్భంలోనూ ఆయన ఇదే తరహాలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏమైనా.. సీఎం జగన్ బావ నోటి నుంచి వచ్చిన మాటలు హాట్ టాపిక్ గా మారాయని చెప్పక తప్పదు.

దూసుకొస్తున్న 'గాలి'.. కొత్త రాజకీయ పార్టీ వెనుకున్నదెవరు?

అమరావతి డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కర్ణాటక మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్ రెడ్డి కొత్త రాజకీయ పార్టీకి ఈసీకి దరఖాస్తు చేయడం సంచలనమైంది. ఓవైపు జగన్ తో అత్యంత సన్నిహిత సంబంధాలున్న 'గాలి' వైసీపీకి అనుబంధంగా కర్ణాటకలో కొనసాగుతారన్న చర్చ సాగుతోంది. వైసీపీ కూడా కర్ణాటకలో విస్తరణ దిశగా కసరత్తు చేస్తోందని సమాచారం. ఇక ఇటీవలే బీఆర్ఎస్ పెట్టిన కేసీఆర్ కూడా కర్ణాటకలో పోటీపై క్లారిటీతో ఉన్నారు. దీంతో గాలిని ముందు పెట్టి కేసీఆర్ ఏమైనా చక్రం తిప్పుతున్నారా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. గాలి కొత్త పార్టీ ఏర్పాటు రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ మంత్రి గాలి జనార్ధన రెడ్డి తన సొంత పార్టీ ' కళ్యాణ రాజ్య ప్రగతి పక్ష (ఐఖీఖఖ)'ను ప్రారంభించనున్నట్లు తేలడంతో కర్ణాటకలో సందడి నెలకొంది. పార్టీ గుర్తు రిజిష్టర్ కోసం ఆయన ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. తిరిగి రాగానే తన రాజకీయ కొత్త పార్టీని ప్రకటించేందుకు కొప్పల్ జిల్లాలోని గంగావతిలో మెగా ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అయితే కొత్త పార్టీ పెట్టే విషయమై ఇప్పటి వరకు 'గాలి' ఎలాంటి ప్రకటన చేయలేదు.జనార్ధన్ రెడ్డి గంగావతి నుంచి ఆయన భార్య అరుణారెడ్డి గడగ్ జిల్లా నుంచి పోటీ చేస్తారని భావిస్తున్నారు. కాంగ్రెస్ బీజేపీల నుంచి అసంతృప్తిగా ఉన్న నేతలను తమ పార్టీకి మద్దతిచ్చి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆహ్వానించాలని ఆయన యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆయన పార్టీ కనీసం 25 నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుందని వారు తెలిపారు. "గాలికి 10కి పైగా అసెంబ్లీ స్థానాల్లో బలమైన కోట ఉంది. చాలా సీట్లు గెలుచుకునే సామర్థ్యం ఉంది" అని అతని అనుచరుడు చెప్పారు.బళ్లారి విజయనగరం కొప్పల్ రాయచూర్ యాదగిరి బీదర్ జిల్లాల్లో గాలి జనార్ధన్ రెడ్డికి భారీ సంఖ్యలో మద్దతుదారులు ఉన్నారు. గత కొన్నేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. పోటీ చేసేందుకు అనుమతించాలంటూ ఇటీవల బీజేపీని సంప్రదించగా ఎలాంటి స్పందన రాలేదని సమాచారం.రెడ్డి తన పార్టీని ప్రారంభిస్తే బిజెపి తన ఓట్ల వాటా ఓట్లను కోల్పోయే అవకాశం ఉన్నందున కమలం పార్టీ చాలా ఆందోళన చెందుతుంది. 2013లో బి.ఎస్. యడియూరప్ప బిజెపిని విడిచిపెట్టి కర్ణాటక జనతా పార్టీని వీడినప్పుడు గాలి జనార్ధన్ రెడ్డి సోదరులు ప్రస్తుత మంత్రి బి. శ్రీరాములు సహాయంతో బి.ఎస్.ఆర్. కాంగ్రెస్ని స్థాపించినప్పుడు కమలం పార్టీ ఇదే పరిస్థితిని ఎదుర్కొంది. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్కు ఇది లాభదాయకంగా మారింది.అయితే బీజేపీకి చెందిన బళ్లారి ఎమ్మెల్యే జనార్ధనరెడ్డి సోదరుడు జి సోమశేఖర రెడ్డి కొత్త పార్టీ పెట్టే ప్రసక్తే లేదని కొట్టిపారేశారు. నా సోదరుడు బీజేపీని వీడడు కొత్త పార్టీ పెట్టడు అని క్లారిటీ ఇచ్చారు.రెడ్డి కొత్త పార్టీ పెట్టకపోవచ్చని అయితే బీజేపీపై ఒత్తిడి తెచ్చి ఆ పార్టీ నుంచి మళ్లీ పోటీ చేసేందుకు అనుమతించేందుకే ఈ వార్తలను ప్రచారం చేస్తున్నారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. "గాలి జనార్ధన్ రెడ్డి ఆశ్చర్యాలకు ప్రసిద్ధి. కొత్త పార్టీని రెడ్డి ధృవీకరించకపోతే ఏమీ చెప్పలేము "అని ఆయన సన్నిహితులు తెలిపారు.మరి గాలి కొత్త పార్టీ వెనుక జగన్ ఉన్నారా? కొత్తగా జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన కేసీఆర్ ఉన్నారా? లేక బీజేపీపై కోపంతో ఇదంతా ఆయన చేస్తున్నారా? అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

హైదరాబాద్‌లో భారీగా పట్టుబడిన నకిలీ మద్యం..

హైదరాబాద్, డిసెంబర్ 17:మరోసారి భారీగా నకిలీ మద్యం బయటపడింది. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో జోరుగా మద్యం విక్రయాలు సాగుతున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. హయత్ నగర్, ఇబ్రహీంపట్నం, చౌటుప్పల్ లో సుమారు రూ.2 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపుల్లో నకిలీ మద్యాన్ని గుర్తించిన అధికారులు మద్యం వ్యాపారి బింగి బాలరాజు గౌడ్ కి చెందిన గోదాంగా గుర్తించారు. బాలరాజు గౌడ్, కొండల్ రెడ్డి కలిసి నకిలీ మద్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 20 వైన్ షాపులకు నకిలీ మద్యం పంపిణీ అయినట్లు నిర్ధారించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

వరంగల్, డిసెంబర్ 17: గ్రేటర్ కార్పొరేషన్‌లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆమె అధికారులతో సమీక్షించారు. వరంగల్ మహానగరం పరిధిలోని 66 డివిజన్లలో తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పైపులైన్ లీకేజీలను అరికట్టేందుకు బల్దియా, పబ్లిక్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.

వివిధ పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. టెండర్ పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. సిటిజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఆస్తి పేరు మార్పిడి దస్త్రాలు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా డిప్యూటీ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని కోరారు. గృహాసరాలు, వాణిజ్య భవనాల గుర్తింపు సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. నగరంలో పారిశుధ్య పనులను సమర్థంగా నిర్వహించాలన్నారు. కోతులు, పందుల బెడద సమస్య పరిష్కారానికి దశలవారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సమీక్షలో డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా, శ్రీనివాస్‌రెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ జ్ఞానేశ్వర్, సీహెచ్‌వో శ్రీనివాసరావు, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈలు శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, శ్రీనివాసరావు, డీఎఫ్‌వో శంకర్‌లింగం, బయాలాజిస్ట్ మాధవరెడ్డి, డీఈలు రవికుమార్, నరేందర్, సారంగం, సంతోష్‌బాబు, రవికిరణ్ పాల్గొన్నారు.

డిసెంబర్ 22 నుంచి పుస్తకాల పండుగ

–డిసెంబర్ 22 నుంచిపుస్తకాల పండుగ
–జనవరి 1 వరకు హైదరాబాద్ బుక్ ఫెయిర్
–300 స్టాళ్లు.. 10లక్షల పుస్తకాలు..
–సాహితీ ప్రియులకు పుస్తక సంబురం

హైదరాబాద్, డిసెంబర్ 17: పుస్తకం హస్త భూషణం అంటారు. ప్రపంచ స్థితిని, గతిని మార్చింది అక్షరమే. అన్యాయాలు, అణిచివేతలు, దోపిడీ పీడనలు, అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు నడిపించేది పుస్తకమే. మనలోని కారుచీకట్లను తొలిగించి జ్ఞాన వెలుతురును ప్రసరింపజేసేందుకు త్వరలోనే నగర లోగిళ్లలో సందడి చేయనున్నది. ఆత్మీయంగా పలకరించి హస్తభూషణంగా మారనున్నది. సాహితీ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పుస్తకాల పండుగ రానే వచ్చింది. దేశంలోనే అతిపెద్ద పుస్తక ప్రదర్శనగా పేరుగాంచిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్ డిసెంబర్ 22 నుంచి జనవరి 1 వరకు మరోసారి మన ముందుకొచ్చి అలరించనున్నది.

పుస్తకం మనిషిని జ్ఞానం వైపు నడిపిస్తుంది. నూతన విజ్ఞానాన్ని తెలుసుకునేందుకు పుస్తకమే పునాది. హక్కుల కోసం ఉద్యమించేలా పురిగొల్పేది పుస్తకమే. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనకు అంతా సిద్ధమవుతున్నది. పుస్తకాల జాతర సమీపిస్తున్నది. వచ్చే వారమే తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో పుస్తక ప్రదర్శన కొలువుదీరనుంది. ఈ నెల 22 నుంచి జనవరి 1 వరకు పుస్తక ప్రియులకు పండుగ వాతావరణం నెలకొననుంది. ఈసారి బుక్ ఎగ్జిబిషన్‌లో మొత్తం 300 స్టాళ్లు ఉండనున్నాయి. 10లక్షల పుస్తకాలు.. ప్రదర్శనలో కొలువుదీరనున్నాయి. ఈ సాహిత్య వేడుకను హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతియేటా డిసెంబర్‌లో నిర్వహిస్తున్న విషయం విదితమే. అయితే పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం బుక్ ఫెయిర్ సొసైటీకి ప్రోత్సాహాన్ని అందజేస్తున్నది.

భారతీయ భాషల సాహిత్య వేదిక హైదరాబాద్..

దేశంలోనే అతిపెద్ద పుస్తక ప్రదర్శనగా పేరుగాంచిన హెచ్‌బీఎఫ్‌లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్, ఉర్దూతో పాటు ఇతర భారతీయ భాషల సాహిత్యం లభిస్తుంది. దీంతో పాటుగా బాల సాహిత్యం, అభ్యుదయ సాహిత్యం, పురాణ సాహిత్యం, నవలలు, కథలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, కథల పుస్తకాలు పుస్తక ప్రియులకు అందుబాటులో ఉంటాయి. వీటితోపాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం, విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్స్ వివిధ పబ్లికేషన్స్ వారి మెటీరియల్స్ కూడా ఈ పుస్తక ప్రదర్శనలో లభించనున్నాయి.

ప్రస్తుతం స్పోర్ట్స్ అథారిటీలో 959 మంది కోచ్‌లు : శ్రీ అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 17:స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలోని వివిధ క్రీడా విభాగాలకు, గుర్తింపు పొందిన వివిధ జాతీయ క్రీడా సమాఖ్యలకు కోచ్ ల నియామకం ఒక నిరంతర ప్రక్రియ. జాతీయ క్రీడా సమాఖ్యలు తమ వార్షిక కాలెండర్ కు అనుగుణంగా పోటీలకు తగినట్టు శిక్షణ కోసం తమంతట తాముగా విదేశీ నిపుణుల సేవలు తీసుకోవచ్చు. అయితే, ఒక్కో సమాఖ్య స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ను సంప్రదించి ఆ విధంగా తీసుకునే కోచ్ ల ఫలితాలను కూడా తెలియజేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) లో 959 మంది కోచ్ లు పనిచేస్తుండగా వీరందరూ భారతీయులే. భారత, విదేశీ కోచ్ ల కు ఇచ్చే జీతభత్యాలు వేరువేరుగా ఉంటాయి. భారత కోచ్ లకు ఇచ్చే జీత భత్యాలు 7 వ సెంట్రల్ పే కమిషన్ సిఫార్సులకు అనుగుణంగానం కాంట్రాక్టు కోచ్ లు అయితే కాంట్రాక్ట్ నిబంధనలకు అనుగుణంగాను ఉంటాయి. విదేశీ కోచ్ ల విషయానికొస్తే సంబంధిత జాతీయ క్రీడా సమాఖ్య సిఫార్సులకు అనుగుణంగా, డిమాండ్ –సప్లై సూత్రాలకు తగినట్టుగా ఉంటాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితి, వాళ్ళ అర్హతలు, అనుభవం, చివరి జీతం తదితర అంశాల ఆధారంగా నిర్ణయిస్తారు. ఒక్కో క్రీడాంశాన్ని బట్టి . డిమాండ్ ను బట్టి కూడా జీతభత్యాలు మారుతూ ఉంటాయి. ప్రభుత్వం (యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ) ఇప్పటికే జీతాభత్యాలు, విదేశీ కోచ్ లు, నిపుణుల సౌకర్యాలను 2022 ఫిబ్రవరిలోనే పెంచింది. మార్కెట్ రేట్లు, డిమాండ్–సప్లై ఆధారంగానే ఈ మార్పు జరిగింది. అయితే అది మొత్తంగా జాతీయ క్రీడా సమాఖ్యకు ఆమోదించిన మొత్తం బడ్జెట్ లో 30% మించదు. భారత కోచ్ ల విషయానికొస్తే, 7 వ సెంట్రల్ పే కమిషన్ సిఫార్సుల మేరకు వార్షిక ఇంక్రిమెంట్స్ కూడా ఉంటాయి.

అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు

– 15 తులాల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి పూజా పాత్రలు మరియు 2 లక్షల 30 వేల నగదు రికవరీ

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 17 (నేటినిజం ప్రతినిధి) :భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, భద్రాచలం పట్టణంలో అంతర్ జిల్లా దొంగలు ప్రవేశించి ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తున్నారని పక్కా సమాచారంతో భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ వద్ద భూపాలపల్లి పట్టణానికి చెందిన అంతర జిల్లా దొంగ దురిశెట్టి స్వామి నిరంజన్ ను భద్రాచలం పోలీస్ లు సీసీ కెమెరాల సహాయంతో చాకచక్యంగా పట్టుకొని తనదైన శైలి లో విచారించగా, భద్రాచలం పట్టణంలో చేసిన పలు దొంగతనాలు ఒప్పుకున్నాడు. గతంలో ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, వరంగల్ మరియు ఖమ్మం జిల్లాలలోని దొంగతనాల కేసు లలో అరెస్టు కాబడి జైలు శిక్ష అనుభవించి ఇటీవలే బెయిల్ పై విడుదలైనాడు. అయిన అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదు. నాలుగు జిల్లాల పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకు తిరుగుతున్న దొంగను చాకచక్యంగా అరెస్టు చేసిన భద్రాచలం పోలీసులను ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ క్యాష్ రివార్డ్ లతో అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్, మధు, ప్రసాద్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

లైవ్ స్ట్రీమింగ్ యాప్‌ను నిలిపివేయనున్న మెటా

హైదరాబాద్, డిసెంబర్ 17: మెటా కంపెనీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. లైవ్ స్ట్రీమింగ్ యాప్ సూపర్‌ను వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఆపేస్తున్నట్టు మెటా వెల్లడించింది. దాంతో ఫిబ్రవరి 15 నుంచి సూపర్ యాప్ నిలిచిపోనుంది. దాంతో యూజర్లు కొత్త పోస్టులను క్రియేట్ చేయలేరు. ఇన్‌ఫ్లుయెన్సర్ల కోసం 2020లో ఈ లైవ్ స్ట్రీమింగ్ యాప్‌ను తీసుకొచ్చింది. మెటా కంపెనీ ప్రయోగాత్మకంగా తీసుకొచ్చిన యాప్స్‌లో సూపర్ ఒకటి. ఈ యాప్‌ను తేవడం కోసం క్రియేటర్స్‌కు 3వేల డాలర్లు చెల్లించినట్టు వెల్లడించింది.

ఈ వారం మొదట్లో 10 ఏళ్ల నాటి కనెక్టవిటీ డివిజన్‌కు మంగళం పాడింది. అంతేకాదు రెండు రోజుల క్రితమే డెన్మార్క్‌లోని ఒడెన్సే సిటీలో రెండు కొత్త డేటా సెంటర్ల నిర్మాణాన్ని కూడా మెటా ఆపేసింది. పెర్ ఆర్‌స్లెఫ్ అనే సివిల్ ఇంజినీరింగ్ కంపెనీతో చేసుకున్న 344 మిలియన్ డాలర్ల కాంట్రాక్ట్‌ను రద్దు చేసుకుంది. డేటా సెంటర్ల బదులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద ఫోకస్ చేయలనుకున్నట్టు మెటా తెలిపింది. 2023లో బుల్లెటిన్ అనే న్యూస్ లెటర్ ప్రొడక్ట్‌ను రద్దు చేస్తున్నట్లు అక్టోబర్ నెలలో ప్రకటించింది. ఆగష్టులో క్వెస్ట్ 1 వర్చువల్ రియాలిటీ హెడ్‌సెట్ తయారీని నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది.

32 గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు

మెదక్, డిసెంబర్ 17: నేటినిజం ప్రతినిధి):మెదక్ నియోజకవర్గంలో 32 గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరయ్యాయని మెదక్ శాసనసభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హవేళిఘనాపూర్ మండలంలోని 7 గ్రామా పంచాయతీలు, మెదక్ మండలంలో 5, నిజాంపేట్ మండలంలో 5,పాపన్నపేట లో 2, రామాయంపేట మండలంలో 5, చిన్న శంకరంపేట్ మండలంలో 8 చొప్పున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు పంచాయత్ రాజ్ అండ్ గ్రామీణాభివృధి శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె తెలిపారు.

వివరాలు ఇలా. . హవేళిఘనాపూర్ మండలంలోని ఔరంగాబాద్ తండా, గజిరెడ్డిపల్లి, గంగాపూర్ , లింగసానిపల్లి తండా, స్కూల్ తండా, శమ్నాపూర్, రాజ్ పెట్ తండా, మెదక్ మండలంలోని బాలానగర్, గుట్టకిందపల్లి, జానకంపల్లి, మల్కాపూర్ తండా, సాంగ్రై గుడి తండా, నిజాంపేట్ మండలంలోని జడచేరు తండా, నగరం, నందగోకుల, నార్లాపూర్, రాంపూర్ గ్రామా పంచాయతీలున్నాయని ఆమె తెలిపారు. అదేవిధంగా పాపన్నపేట మండలంలో అన్నారం, కొండపాక, రామాయంపేట మండలంలో కిషన్ తండా, పర్వతాపూర్, శివాయిపల్లి, సుతార్ పల్లి, వెంక టాపూర్–బి, చిన్న శంకరంపేట్ మండలంలో తుర్కల మాందాపూర్ తండా, భగీర్తిపల్లి, చెన్నయిపల్లి , గవ్వలపల్లి, ఖాజాపూర్ తండా, రుద్రారం, సంగాయిపల్లి, సూరారం గ్రామ పంచాయతీలున్నాయని పద్మ దేవేందర్ రెడ్డి తెలిపారు. కాగా ఇందులో కొత్త ఏర్పడిన గ్రామా పంచాయతీలతో పాటు కొన్ని పాత గ్రామ పంచాతీలున్నాయని, నూతన భవనాల నిర్మాణాలతో గ్రామాలలో వెతలు తీరనున్నాయని ఆమె తెలిపారు. నూతన గ్రామా పంచాయతీ భవన నిర్మాణాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్ రావు, పంచాయత్ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.–

యాదాద్రిలో పూజ జరిగిన హెలిక్యాప్టర్ కేసీఆర్ కోసమేనా?....

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇక యాదాద్రిలో వివిధ కొత్త వాహనాలకు పూజా కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయట.. ఇదొక ట్రెండ్ గా మారింది. తాజాగా కొత్త హెలికాప్టర్ కు యాదాద్రిలో వాహన పూజ చేయడం వైరల్ గా మారింది. ఈ ఫోటో మరియు వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది.. ప్రతిమ మెడికల్ కాలేజీ ఎండీ బోయినపల్లి శ్రీనివాసరావు కొత్త హెలికాప్టర్ను కొనుగోలు చేసి హిందూ సంప్రదాయంలో భాగంగా దానికి తొలి పూజలు చేయడానికి యాదాద్రికి తీసుకొచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీనివాసరావుకు బంధువైన మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు కూడా పాల్గొన్నారు.ఇక బోయినపల్లి శ్రీనివాసరావు మరెవరో కాదు..

టీఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి సంతోష్ రావుకు బంధువు అవుతారు. వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబుకు కూడా వీళ్లు చుట్టాలే. కరీంనగర్ మాజీ ఎంపీ ప్రస్తుత ప్రణాళిక సంఘం చైర్మన్ వినోద్ కు కూడా దగ్గరి బంధువులు. సో ఈ హెలికాప్టర్ కొనుగోలు కేసీఆర్ కోసమేనని.. ఆయనే దీని వెనుక ఉన్నారని కరీంనగర్ జిల్లాలో ప్రచారం సాగుతోంది. బోయినపల్లి కుటుంబం కేసీఆర్ కు తోడల్లుడి వరుస కావడంతో వీరిచేత కొనిపిచ్చి ఉంటారని ఒక వార్త సర్క్యూలేట్ అవుతోంది.

తెలంగాణ సీఎం కేసీఆర్ తన కొత్త బీఆర్ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ఈ ఛాపర్ని ఉపయోగించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఆయన న్యూఢిల్లీలో బిజెపియేతర మరియు కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని తేలాలని యోచిస్తున్నందున బిజెపికి వ్యతిరేకంగా వారి మద్దతును సేకరించడానికి అనేక ప్రాంతాలకు వెళ్లి అనేక ప్రాంతీయ పార్టీలను కలవనున్నారు. ఇందుకోసమే దీన్ని వినియోగిస్తారని.. బోయినపల్లి కుటుంబంతో కేసీఆర్ కు ఉన్న బంధుత్వం దృష్ట్యాన్నే ఈ చాపర్ ను వారిచేత కొనిపించి పూజలు చేసినట్టు ప్రచారం సాగుతోంది.మరి ఈ చాపర్ టీఆర్ఎస్ కోసమా? లేక మెడికల్ కాలేజీ సహా విద్యాసంస్థలు వ్యాపారాలు ఉన్నా బోయినపల్లి కుటుంబం కోసమా? అన్నది అధికారికంగా వాళ్లు అయితే స్పందించలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సెంట్రల్ పూల్‌లో తగినన్ని ఆహార ధాన్యాలు: కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17:ఎన్ ఎఫ్ ఎస్ ఏ తదితర సంక్షేమ పథకాల అవసరాలతోబాటు పిఎం జి కె ఎవై అదనపు కేటాయింపులకు కూడా సరిపడేమతగా భారత్ ప్రభుత్వం దగ్గర సెంట్రల్ పూల్ కింద ఆహార ధాన్యాల నిల్వలున్నాయి. 2023 జనవరి 1 నాటికి దాదాపు 159 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు అందుబాటులో ఉంటాయి. మామూలుగా జనవరి 1 నాటికి 138 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ ఉంటే చాలు. 2022 డిసెంబర్ 12 నాటికి దాదాపు 182 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు సెంట్రల్ పూల్ కింద నిల్వ ఉన్నాయి.

గోధుల ధర పరిస్థితి భారత్ ప్రభుత్వానికి తెలుసు. అందుకే ప్రతివారం గోధుమతో బాటు ఇతర ధాన్యాల పరిస్థితిని సమీక్షిస్తోంది. అవసరమైన చోట దిద్దుబాటు చర్యలు తీసుకుంటోంది. మరింత పెరగకుండా ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన అన్నీ చర్యలూ ప్రభుత్వం తీసుకుంటోంది. 2022 మే 13 నుంచి ఎగుమతులమీద నియంత్రణలు విధించింది. పైహో ఎన్ ఎఫ ఎస్ ఏ కింద, పి ఎం జి కె ఏ వై కింద చేసే కేటాయింపులను కూడా బియ్యానికి తగిన విధంగా సవరించింది. దీనివలన తగినన్ని గోధుమ నిల్వలు సంక్షేమ పథకాలకు సరిపడేలా సెంట్రల్ పూల్ లో అందుబాటులో ఉంటాయి.

ఈ సంవత్సరం భారత ప్రభుత్వం గోధుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ. 2125 కు పెంచింది. అంతకు ముందు అది రూ.2015 గా ఉంది. ఇలా క్వింటాలుకు రూ. 110 చొప్పున పెంచటానికి తోడు వాతావరణం కూడా అనుకూలించటం వల్ల గోధుమల ఉత్పత్తి, సేకరణ కూడా సాధారణ స్థాయిలో కొనసాగే అవకాశాలున్నాయి. 2023 ఏప్రిల్ లో వచ్చే సీజన్ గోధుమ సేకరణ మొదలవుతుంది. ప్రాథమిక అంచనాల ప్రకారం నీరుటితో పోల్చినప్పుడు గోధుమ సాగు విస్తీర్ణం ఈ ఏడాది పెరిగింది.

దేశ వ్యాప్తంగా అన్నీ సంక్షేమ పథకాలకూ అవసరమైన ధాన్యం అందుబాటులో ఉండేలా భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అదే సమయం లో ధరలు కూడా నియంత్రణలో ఉంటాయి.నిరుడు గోధుమల సేకరణ కాస్త తక్కువగా ఉండటానికి కారణం ఉత్పత్తి తక్కువగా ఉండటంతోబాటు రైతులు కనీస మద్దతు ధరకంటే ఎక్కువకు అమ్ముకోవటం. అయినప్ప టికీ తగిన నిల్వలు సెంట్రల్ పూల్ లో అందుబాటులో ఉన్నాయి. ఇది వచ్చే పంట సీజన్ దాకా సరిపోతుంది.

2022-23లో 1,973 రూట్ కి.మీ.ల (2,647 టీకేఎం) మేర రైల్వేలైన్ల విద్యుద్దీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17:దిగుమతి చేసుకుంటున్న పెట్రోలియం ఆధారిత ఇంధనాలపై దేశం ఆధారపడటాన్ని తగ్గించడానికి మరియు దేశం యొక్క ఇంధన భద్రతను పెంపొందించడానికి, పర్యావరణ అనుకూలమైన, వేగవంతమైన మరియు ఇంధన–సమర్థవంతమైన రవాణా విధానాన్ని అందించే దృష్టితో భారతీయ రైల్వే బ్రాడ్ గేజ్ ట్రాక్‌ల 100% విద్యుదీకరణ దిశగా ముందుకు సాగుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా 2022–23లో ఇప్పటి వరకు 1,973 రూట్ కి.మి.ల (2,647 టీకేఎం) మేర లైన్ల విద్యుదీకరణ చేయడం జరిగింది. ఇది 2021–22 యొక్క సంబంధిత కాలంతో పోలిస్తే 41 శాతం అధికం. దీనికి అదనంగా ఇప్పటి వరకు వరుసగా 1,161 డ 296 కిమీల డబుల్ లైన్లు డ సైడింగ్‌ల విద్యుదీకరణ కూడా పూర్తయింది. ఈ విధంగా 2022–23లో మొత్తం 4100 టీకేఎం విద్యుదీకరించబడింది. 2022– 23లో ఇప్పటి వరకు సాధించిన ప్రధాన విజయాలు కింది విధంగా ఉన్నాయి:

భారతీయ రైల్వే యొక్క ఎలక్ట్రిఫైడ్ నెట్‌వర్క్ 83 శాతానికి విస్తరించబడింది.

ఉత్తర మధ్య రైల్వే 100 శాతం విద్యుద్దీకరణ చేయబడింది. ఐదు జోనల్ రైల్వేలు ? ఈసీఓఆర్, ఎన్సీఆర్, ఎస్ఈఆర్, డబ్ల్యుసీఆర్ మరియు ఈఆర్ 100% విద్యుదీకరించబడ్డాయి.

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో లైన్లు 100% విద్యుద్దీకరణ చేయబడినాయి.

ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌పై చివరి మైలు అతుకులు లేని కనెక్టివిటీ ఇప్పుడు న్యూఢిల్లీ నుండి కాత్‌గోడం/రామ్‌నగర్‌కు అందుబాటులో ఉంది.

సికర్–చురు సెక్షన్ పనులు పూర్తి కావడంతో, చురు (షేఖావతి ప్రాంతం–వ్యాపారం మరియు పర్యాటక కేంద్రం) నుండి ఢిల్లీకి ఝుంఝును మీదుగా ప్రత్యామ్నాయ మార్గపు కనెక్టివిటీ లభించింది. దీనికి అదనంగా జైపూర్ నుండి అమృత్‌సర్/ఉత్తర భారతదేశంలోని ఇతర భాగం మధ్య ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌పై ఢిల్లీని పక్కకు దాటవేస్తూ ప్రత్యామ్నాయ మార్గం సాధ్యమైంది.

తిరుచ్చిరాపల్లి–మానమదురై–విరుదునగర్ సెక్షన్ విద్యుదీకరణతో చెన్నై నుండి కన్యాకుమారి వరకు ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌పై చివరి మైలు అతుకులు లేని కనెక్టివిటీ ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది.

ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌పై చివరి మైలు అతుకులు లేని కనెక్టివిటీ ఇప్పుడు భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి కారైక్కల్ పోర్ట్‌కు అందుబాటులోకి వచ్చింది.పాలన్‌పూర్–సమాఖియాలీ మార్గం (247 ఆర్.కె.ఎం) విద్యుదీకరణ పూర్తయిన తర్వాత న్యూఢిల్లీ నుండి సమాఖియాలీకి విద్యుత్ ట్రాక్షన్‌పై అతుకులు లేని కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చింది, ఇది భారతీయ రైల్వేకు ప్రధాన సరుకు రవాణా డ డీఎఫ్సీ ఫీడర్ మార్గం.దిండిగల్–పళని సెక్షన్ ప్రారంభించడంతో, దిండిగల్–పాలక్కాడ్ సెక్షన్ నుండి మొత్తం సెక్షన్ పనులు పూర్తయ్యాయి. ఇది ఒక సరుకు రవాణా మార్గం మరియు అనేక ఇతర పర్యాటక గమ్యస్థానాలు, తీర్థయాత్ర కేంద్రాలు స్టేషన్ల నుండి ఈ మార్గంలో చేరుకోవచ్చు.సహజ సౌందర్యం పట్టణం పొల్లాచ్చి యొక్క సాంస్కృతిక గొప్పతనం చిత్ర పరిశ్రమను ఆకర్షిస్తుంది. సుందరమైన ప్రదేశాలతో సమృద్ధిగా ఉన్న పళని దేవాలయం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తీర్థయాత్ర గమ్యస్థానంగా ఉంది. ఇది భక్తులను గణనీయంగా ఆకర్షిస్తుంది మరియు తద్వారా కాలానుగుణంగా ప్రయాణీకుల ఆదాయాన్ని పెంచుతోంది.

దిండిగల్ మరియు పాలక్కాడ్ మధ్య అన్ని ట్రాఫిక్ కోసం ట్రాక్షన్ మార్పు నివారించబడుతుంది, ఇది గణనీయమైన సమయాన్ని ఆదా చేస్తుంది మరియు వేగవంతమైన రవాణాకు భరోసా ఇస్తుంది.

కలికిరి–తుమ్మనంగుట్ట సెక్షన్‌ను ప్రారంభించడంతో ధర్మవరం–పాకాల నుండి మొత్తం సెక్షన్‌కు విద్యుద్దీకరణ జరుగుతోంది. ధర్మవరం–పాకాల మీదుగా తిరుపతికి వెళ్లే అన్ని మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు (ఈ నగరం, తిరుమల వేంకటేశ్వర ఆలయం మరియు ఇతర చారిత్రాత్మక దేవాలయాల యొక్క ముఖ్యమైన హిందూ పుణ్యక్షేత్రానికి నిలయం. దీనిని "ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక రాజధాని" అని పిలుస్తారు) విద్యుత్ ట్రాక్షన్‌కు మార్చబడినాయి.

సిహోర్–భావనగర్ సెక్షన్ ప్రారంభించడంతో, టెర్యూనస్ వర్తేజ్ రైల్వే గూడ్స్ సైడింగ్ అన్ని ప్రధాన రైల్వే స్టేషన్‌లతో సజావుగా విద్యుత్ ట్రాక్షన్‌తో అనుసంధానించబడింది. సబర్మతి వద్ద ఎటువంటి ట్రాక్షన్ మార్పు అవసరం లేని పరిస్థితి ఏర్పడింది.గుజరాత్‌లోని ప్రధాన వాణిజ్య నగరమైన భావ్‌నగర్ టెర్మినస్ విద్యుత్ ట్రాక్షన్‌తో సజావుగా అనుసంధానించబడింది. దీంతో అహ్మదాబాద్‌లో ఇప్పుడు ఎటువంటి ట్రాక్షన్ మార్పు అవసరం లేదు, తద్వారా చలనశీలతను మెరుగుపడనుంది.

వాంకనేర్–మలియా మియానా సెక్షన్ ప్రారంభించడంతో, పశ్చిమ రైల్వేలోని 03 ప్రధాన లోడింగ్ పాయింట్‌లకు అంటే మోర్బి, లావన్‌పూర్ డ వవానియాకు ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌పై అతుకులు లేని కనెక్టివిటీ లభించింది. అదనంగా, ఎలక్ట్రిక్ ట్రాక్షన్‌పై చివరి మైలు అతుకులు లేని కనెక్టివిటీ ఇప్పుడు భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల నుండి సవ్‌లాఖి పోర్ట్‌కు అందుబాటులోకి వచ్చింది. కరైక్కుడి–మానమదురై సెక్షన్ ప్రారంభించడంతో తిరుచ్చిరాపల్లి–కరైక్కుడి– మనమదురై–విరుదునగర్ సెక్షన్ ద్వారా ప్రధాన సరుకు రవాణా మార్గం 100% విద్యుదీకరించబడినట్టయింది. మార్గంలో స్టేషన్ల నుండి వివిధ పర్యాటక ప్రదేశాలు అందుబాటులో ఉంటాయి మరియు ట్రాక్షన్ మార్పు తొలగించబడింది. మనమదురై పట్టణం ఒక వాణిజ్య కేంద్రం మరియు ఈ విభాగం సరుకు రవాణా ఆదాయానికి దోహదపడుతోంది.

తెలంగాణలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం : మంత్రి కొప్పుల

జగిత్యాల, డిసెంబర్ 17: తెలంగాణ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాక్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు సమన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు పెద్దన్నగా ఆదుకుంటున్నారని అన్నారు.

క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాక్‌లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు సారె పంపిణీ చేస్తున్నట్టుగానే రంజాన్, క్రిస్మస్ పండుగలకూ దుస్తులు అందిస్తున్నట్లు చెప్పారు. ధర్మపురి నియోజకవర్గంలో నాలుగు వేల కుటుంబాలకు గిఫ్ట్ ప్యాక్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు.

ఈనెల 21న హైదరాబాద్ ఎల్.బీ స్టేడియంలో ప్రభుత్వం ఇస్తున్న క్రిస్మస్ విందుకు హాజరు కావాలని కోరారు .

ఈ సందర్భంగా క్రైస్తవులకు మంత్రిక్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత , డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి , జడ్పీటీసీలు సుధారాణి , బాదినేని రాజేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు, సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిబి పేషేంట్లు పౌష్టికాహారం తీసుకోవాలి -జడ్పి చైర్ పర్సన్ హేమలత

మెదక్, డిసెంబర్ 17: నేటినిజం ప్రతినిధి):టిబి పేషేంట్లకు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని మెదక్ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ లో పొల్మార్ స్టీల్ ఇండస్ట్రీస్,కావేరి స్టీల్ ఇండస్ట్రీస్ సహకారంతో టిబి పేషేంట్లకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిబి పేషేంట్లు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ అవసరమగు మందులు, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ చందు నాయక్,డిపిసి సునీల్ కుమార్ ,వైద్య సిబ్బంది ఫయిమ్ పాషా ,విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల ఘటన ప్రభుత్వ ప్రేరేపిత హింస: వర్ల రామయ్య

అమరావతి డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మాచర్ల ఘటన ప్రభుత్వ ప్రేరేపిత హింసని టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఉన్నత స్థాయిలో జరిగిన కుట్ర అన్నారు. ఆందోళనల వెనుక ఇంటెలిజెన్స్ చీఫ్ ఉన్నారని ఆయన ఆరోపించారు. ఇంటెలిజెన్స్ చీఫ్ వ్యూహాన్ని పోలీస్ అధికారులు అమలు చేశారని మండిపడ్డారు. వెంటనే ఇంటెలిజెన్స్ చీఫ్, పల్నాడు ఎస్పీని బదిలీ చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

ఈడీ నోటీసులపై చర్చ

హైదరాబాద్ డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భారత్ రాష్ట్ర సమితికి చెందిన తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ప్రగతి భవన్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తో భేటీ అయ్యారు. మనీలాండరింగ్‌పై ఈడీ నోటీసులు అందుకున్న పైలెట్ ఇదే అంశంపై సీఎంతో మాట్లాడుతున్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు ప్రయత్నం కేసులోనూ రోహిత్ రెడ్డి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పని చేశారు. ముగ్గురు నిందితులు అరెస్టు అయిన తర్వాత కొద్ది రోజులపాటు ప్రగతిభవన్‌కే పరిమితమయ్యారు.అంతకు ముందు ఈ ఉదయం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి చేరుకున్న పైలట్ రోహిత్‌రెడ్డి పూజలు చేసి అమ్మవారి సాక్షిగా తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. బండి సంజయ్ తడి బట్టలతో రేపు భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయానికి రావాలన్నారు. "నాకు డ్రగ్స్ కేసులో నొటీసులు వచ్చినట్లు చూపించు. బండి సంజయ్‌కు తంబాకు వల్ల నోరు తిరుగతలేదు. మాకు ఈడీ నోటీసులు వస్తాయని బీజేపికి ముందే ఎలా తెలుసు. బీజేపీకి అబద్ధాలు చెప్పడం కామన్‌గా మారింది. భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని బీజేపీ రాజకీయంగా వాడుకుంటుంది. నాకు కర్ణాటక పోలీసుల నుంచి నోటీసులు వస్తే అమ్మవారి సాక్షిగా బీజేపీ చూపించాలి. అయ్యప్ప దీక్ష వేసుకొని నేను ప్రమాణం చేస్తున్న. నాకు కర్ణాటక నుంచి ఎటువంటి నోటీసు రాలేదు. డ్రగ్స్ కేసుల్లో ఎఫ్ఐఆర్ లో ఎక్కడా నా పేరు లేదు. బండి సంజయ్ నిజంగా హిందు వాది అయితే రేపు భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంకు ఆధారలతో రావాలి. నాకు డ్రగ్స్ కేసులో నోటీసులు వచ్చాయని చెప్తున్న బీజేపీ ఆధారాలు చూపించాలి. నాకు సోమవారం ఈడీ ఆఫీస్‌కు రావాలని ఈడీ నోటీస్ ఇచ్చారు. నా బయోడేటా కోసమే ఈడీ నోటీసు ఇచ్చింది. రేపు బండి సంజయ్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంకు రాకపోతే... మొన్నటి దొంగస్వాములకు నీకు తేడా ఉండదు. ఎమ్మెల్సీ కవితకు కూడా నోటీసులు వస్తాయని బీజేపీ ముందే ఎలా చెప్పింది" అని రోహిత్ రెడ్డి ప్రశ్నించారు.టీఆర్ఎస్ ఎమ్మెల్యేల బేరసారాల కేసు లో రోహిత్ రెడ్డి ఇటీవలే వాగ్మూలం ఇచ్చారు.హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి (తాండూరు), గువ్వల బాలరాజు (అచ్చంపేట), బీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్), రేగా కాంతారావు (పినపాక)ను ఢిల్లీకి చెందిన కొందరు వ్యక్తులు సంప్రదించారని ఎమ్మెల్యేలు ఆరోపించారు. పార్టీ ఫిరాయిస్తే వారికి ఒక్కొక్

ఏబిసిడి వర్గీకరణ సాధనకే చలో ఢిల్లీ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ సినారాయణ కళామందిర్ పరిధిలో మహాజన సృష్టి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంమందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ సాధనకై చలో ఢిల్లీ ఈనెల 26 న మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు మహాదీక్షను విజయవంతం చేయాలని ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జ్ అవునూరి ప్రభాకర్, ఖానాపూర్ లక్ష్మణ్ అన్నారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు వర్గీకరణ అంశంపై పార్లమెంట్లో ఒక మాట మాట్లాడకపోవడమే సోసినయమని నాయకులు ఖండించారు ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ అనుబంధ సంఘాలు కార్యకర్తలు వందలాదిక తరలివచ్చివిజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు

ఇట్టి కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జి ఆవునూరి ప్రభాకర్, ఖానాపూర్ లక్ష్మణ్, కో కోఆర్డినేటర్ గుండా థామస్, లింగంపల్లి వెంకటి, సామల్ల ప్రతాప్,ఉరడి లింగన్న యాదవ్, లక్కే మధు, నక్క రాములు యాదవ్ నరసింహులు, మరియు తదితరులు పాల్గొన్నారు

మూగ జీవాలకు ఆహారం ట్రస్ట్ సభ్యులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): పతీరోజు క్రమం తప్పక అన్నదాన సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందిస్తున్న ట్రస్టు సభ్యుల శనివారం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పండ్లు..పచ్చిగడ్డి అందించడం జరిగింది.

అన్నర్థులకు, యాచకులకు అన్నదానం చేయడమే కాకుండా మూగ జీవులకు కూడా ఆహారం అందిస్తున్న ట్రస్టు సభ్యులను పలువురు అభినందించారు.

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బి ఆర్ ఎస్ అభ్యర్థి నామాల ఉమా

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ టౌన్ సెస్ డైరెక్టర్ గా ఎన్నికలలో పోటీ చేస్తున్న వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నామాల ఉమా లక్ష్మీరాజం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారుఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగో వార్డులో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నామాల ఉమా మాట్లాడుతూ సెస్ డైరెక్టర్ గా తనను గెలిపిస్తే విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సెస్ వినియోగదారుల విద్యుత్ సమస్యలు పరిష్కారం కావాలంటే బి ఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యం అవుతుందని సెస్ డైరెక్టర్ గా ఒక్క అవకాశం కల్పిస్తే సెస్ వినియోగదారులకు రుణపడి ఉంటా నని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు కౌన్సిలర్లు నరాల శేఖర్, సిరిగిరి చందు మారం కుమార్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, సర్వర్ పాషా ,పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు,మాజీ సెస్ డైరెక్టర్ లు పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, జడల శ్రీనివాస్, పట్టణ బీఆర్ఎస్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పెళ్లి వేడుకకు హాజరైన ఆత్మ కమిటీ చైర్మన్

ఖమ్మం, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం తీగలబంజార గ్రామ సర్పంచ్ షేక్ అబ్జల్ భీ దాదాసాహెబ్ దంపతుల మేనకోడలు సెల్సీ షాదీ ముబారక్ వేడుక మంగాపురం డివిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ షేక్ అబ్జల్ భీ, దాదాసాహెబ్, ఖాదర్, పాషా, సైదులు, జాన్ పాషా, యాకోబ్ అలీ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అక్షరను అభినందించిన గౌడ సంఘం నాయకులు

ఖమ్మం, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన జలగం శ్రీనివాస్ గౌడ్ వృత్తి (మోటార్ సైకిల్ మెకానిక్) కూతురు అక్షర, నీట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంబీబీఎస్ లో ఫ్రీ సీటు సాధించినందుకు ప్రోత్సాహకంగా జాగృతి ఫౌండేషన్ తరుపున జాగృతి హాస్పిటల్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, విశాల హృదయంతో 5 వేల రూపాయలను ఆర్థిక సహాయంను రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్ దంపతుల ద్వారా (పోలీస్ వెంకన్న) వారి స్వగృహం ముస్తాపానగర్ నందు అక్షర తల్లితండ్రులకు అందించి దుస్తులు పెట్టి సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ వెంకన్న మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ జాగృతి ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేదలకు చేస్తున్న సహాయం చాలా అభినందించదగిన విషయమని, మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ఈ విధంగా పేదలకు సహాయం చేస్తే వారి జీవితాల్లో వెలుగులు నింపినవారు అవుతారని అన్నారు. మనం ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదు ఎంత మంది మనస్సుల్లో స్థానం సంపాదించుకున్న మనేదే ముఖ్యమని చిరస్థాయిగా నిలుస్తోందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఒక సాధారణ మోటార్ సైకిల్ మెకానిక్ అయిన జలగం శ్రీనివాస్ దంపతులు తన కూతుర్ని కష్టపడి డాక్టర్ చదివించడం అభినందనీయం అని ఇలాగే ప్రతీ తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి మంచి చదువులు చదివిస్తే వారి జీవితాల్లో వెలుగులు విరజల్లుతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్, గీత పనివారాల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తొండల సత్యనారాయణ, డాక్టర్ బనవయ్య, జలగం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సేవే నగుబోతు రవి పరమావధి

- ఆదుకోవడమే దేవుడిచ్చిన వరం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): మైవేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యుడు, నిరాడంబరుడు, ప్రతీ సేవా,అన్నదాన కార్యక్రమంలో ×నేనున్నాను× అంటూ ముందుఉండి, ట్రస్టు ద్వారా చేసే నిత్యాన్నదాన కార్యక్రమానికి ముందుగా తనవంతు ×లక్ష× రూపాయల విరాళం ప్రకటించి, నిత్యాన్న దానానికి స్ఫూర్తిని అందించి, ×ఎవరైనా అపత్తులో ఉన్నారు అంటే ఆదుకోవడం నాకు దేవుడిచ్చిన వరం× అంటూ, రాజన్న ఆలయానికి రెండు లక్షల ఏబది వేలు విలువ చేసే వాటర్ ఫూరిఫైడ్ వాటర్ ప్లాంట్, కోవిడ్ సమయంలో రాజన్న ఆలయానికి సానీటైజర్లు,మాస్కులు అందించి గొప్పమనసు చాటుకున్నారు. సంక్రాంతికి ముగ్గులపోటీలు, పిల్లలకు పతంగీ పోటీలు నిర్వహించడం ఇలాంటి తదితర కార్యక్రమాలకు స్వచ్ఛందంగా చేస్తూ, తమ విలువైన సమయాన్ని సేవ కోసం కేటాయిస్తూ, సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సేవలుఅందించే ×నగబోతు రవీందర్-జ్యోతి× దంపతుల కోడలు ×డాక్టర్. నగబోతు అద్వైత అరవింద్ డాక్టర్ ఫార్మసీలో ఫస్ట్ క్లాస్× లో పాసైనందుకు ట్రస్టు ద్వారా చేసే అన్నదానం, సేవాకార్యక్రమాలకు సహకారం అందించిన వారికి ట్రస్టు ద్వారా గుర్తుగా ఇవ్వడానికి గాను 150 రూపాయల విలువ చేసే మేమేంటోలు 100 మొతం 15వేల రూపాయల విలువ గలవి అందించారు.

ట్రస్టు ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు సహకరిస్తున్న నగుబోతు రవీందర్ ను ట్రస్టు సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్, ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు సత్వర న్యాయం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ రాహుల్ హెగ్డే లు సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన అట్రాసిటీ కేసులపై జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అట్రాసిటీ కమిటీ సభ్యులు జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొన్ని కేసుల పరిష్కారం లో జాప్యం జరుగుతుందని కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని పోలీసుస్టేషన్లలో అట్రాసిటీ కింద ఫిర్యాదు చేసినా వెంటనే కేసు నమోదు చేయడం లేదని తెలిపారు. ఈ విషయంపై వెంటనే దృష్టి సారించాలని కలెక్టర్ ను కోరారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కారంకు కృషి చేస్తున్నామని తెలిపారు. మరింత వేగంగా కేసుల పరిష్కారం అయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

మండల తహశీల్దార్ల అధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ లు అధికంగా ఉన్న గ్రామంలోని కాలనీలలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా చూస్తున్నామన్నారు. ఎస్సీ , ఎస్టీలకు సంబంధించి ఏమైనా పెండింగ్ సమస్యలుంటే తమ దృష్టికి సభ్యులు తీసుకురావాలన్నారు.ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలీసుస్టేషన్లలో అట్రాసిటీ కింద ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎఫ్ ఆర్ నమోదు చేస్తున్నామన్నారు. అలసత్వం చేయకుండా విచారణ చేపడుతున్నామని, పోలీస్ స్టేషన్ లో స్పందించకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. కేసులు సత్వరం పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. భీమ్యానాయక్, ఇంఛార్జి డీఆర్ఓ టి.శ్రీనివాస రావు, వేములవాడ ఆర్డీఓ పవన్ కుమార్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి పి.మోహన్ రెడ్డి, గిరిజనాభివృద్ధి శాఖ అధికారి గంగారాం, సభ్యులు తిరుపతి నాయక్, దేవానంద్, బాలరాజు, ఈశ్వర్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల సేవలు నేటి

- తరానికి ఆదర్శం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): విశ్రాంతి ఉద్యోగుల సేవలు నేటి తరానికి ఆదర్శమని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.

జాతీయ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా శనివారం సిరిసిల్ల పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హాజరై జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు..

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..విశ్రాంత ఉద్యోగుల సేవలు నేటి తరం వారికి ఆదర్శప్రాయం అని ఎస్పీ అన్నారు..పోలీస్ శాఖ తరుపున ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్లకు సీనియర్ సిటీజన్స్ ఏదైనా సమస్య పైన స్టేషన్ కి వచ్చినపుడు వారిని ఎక్కువ సమయం వేచి ఉంచకుండా మొదటి ప్రాధాన్యత వారికి ఇవ్వాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు..అదేవిధంగా ప్రభుత్వం ఛీఫ్ సెక్రెటరీ,డిజిపి గారు సీనియర్ సిటీజన్స్ ఆక్ట్ ని కచింతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,చిదుగు గోవర్ధన్,అధ్యక్షుడు మాదాసు బలరాం,ప్రధాన కార్యదర్శి సుధాకర్,జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు..

తెలంగాణలో మహిళా ఆర్థికాభివృద్ధికి వేదికలు : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 17: తెలంగాణ లో మహిళలను మరింత వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు రైతు వేదికల మాదరిగా మహిళా వేదికలు నిర్మించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. నాబార్డు, ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సమాఖ్య, ఎనబుల్ సంస్థలు కలిసి అత్యుత్తంగా పనిచేస్తున్న స్వయం సహాయక సంఘాలకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో అవార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ మహిళల సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. స్వయం సహాయక బృందాల్లో షూరిటీ లేకుండా 3 లక్షల రుణాలు తీసుకున్న మహిళలు దురదృష్టవశాత్తు చనిపోతే వారి రుణాలను మాఫీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. మూడు లక్షల రుణం తీసుకుని కొంత చెల్లించిన తర్వాత చనిపోతే,చెల్లించిన మొత్తాన్ని పూర్తిగా వారి కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు.

మాజీ సీఎస్ కాకి మాధవరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సాధికారత కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మహిళా స్వయం సహాయక బృందాల అత్యుత్తమ పనితీరులో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉండగా ఏపీ రెండోస్థానంలో ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు మహిళా సంఘాలకు 4 వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తే, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రూ. 18వేల కోట్ల రుణాలు ఇస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మండల కేందాల్లో మహిళా సంఘాలకు కూడా రైతు వేదికల వంటి భవనాలు కట్టాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

జాతీయ స్థాయిలో తెలంగాణకు చెందిన కామారెడ్డి మండల మ్యూచువల్ ఎయిడెడ్ సహకార సమాఖ్యకు మొదటి బహుమతి, దక్షిణ భారత దేశ కేటగిరిలో హనుమకొండ జిల్లా బ్రహ్మదేవరపల్లి మండల మ్యూచువల్ ఎయిడెడ్ సహకార సమాఖ్యకు రెండో బహుమతి రావడం పట్ల మంత్రి ప్రత్యేకంగా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

యువత ఊరిలోకాదు ఉద్యోగాల్లో ఉండాలి

-ఆద్య గొలి ఫౌండేషన్ చైర్మన్
-డాక్టర్ గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): పల్లెలు పటిష్టంగా ఉంటే రాష్ట్రాలు, దేశం బాగుంటాయని ఆద్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోలి మోహన్ అన్నారు.

వేములవాడ నియోజకవర్గం పోచట్టిపల్లి గ్రామంలో గ్రామ యువకులతో కలిసి గ్రామాన్ని సందర్శించిన డాక్టర్ గోలి మోహన్ ఈ సందర్భంగా గ్రామ యువత గ్రామంలోనికి ఆహ్వానించారు. అనంతరం గ్రామ యువత మాట్లాడుతూమా గ్రామంలో చాలా మంది నిరుద్యోగంతో మరియు ఆర్థిక ఎదుగుదలతో లేకుండా వెనుకబడి ఉన్నామని మా గ్రామంలో చాలామంది ఎలక్ట్రిషన్ ప్లంబర్స్ వివిధ రకాల స్కిల్స్ ఉన్న యువత ఉన్నామని, మాలాంటి యువతకు ఈ ప్రాంతంలో ఏదైనా చిన్న కంపెనీ తీసుకొస్తే మేమందరం ఆర్థికంగాఎదుగుతామని అన్నారు.డాక్టర్ గోలి మోహన్ కి విన్నవించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో ఉన్నటువంటి యువతీ యువకులందరి కూడా కంపెనీస్ గాని వారి స్కిల్స్ ద్వారా ఏదైనా ఆర్థిక విధానాన్ని రూపొందించడం కానీ జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక అభివృద్ధి ఎదుగుదల కోసం కృషి చేస్తానని మాట ఇచ్చారు.మాకు మీలాంటి వారి సహకారం కావాలని కోరారు, గ్రామంలో అనేక సంవత్సరాల నుండి సరైనటువంటి సదుపాయాలు లేవు దానివల్ల యువత చదువుకు దూరమై గల్ఫ్ దేశాలకు వెళుతున్నారని వారి ఆవేదనతో డాక్టర్ గోలి మోహన్ కి చెప్పారు, గోలి మోహన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ పోశెటి పల్లె గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేయడానికి నా వంతు సహకారాన్ని అందిస్తానని మాటిచ్చారు ఈ గ్రామంలో యువత సరైన మార్గంలో ముందుకు పోవాలని వారికి చదువు ఉపాధి మరియు ఆర్థిక ఎదుగుదల కోసం ఎప్పుడు ముందుంటానని అన్నివేళలా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని వారికి కావలసిన సహాయాన్ని అందిస్తానని మాటిచ్చారు ప్రజలందరూ ఐక్యతతో ఉండి సరియైన నాయకున్ని ఎన్నుకున్నప్పుడే గ్రామాలు రాష్ట్రాలు దేశాలు బాగుపడతాయని డాక్టర్ గోలి మోహన్ గారు అన్నారు తర్వాత గ్రామ ప్రజలు గ్రామ యువత కలిసి మోహన్ ను సత్కరించారు.

చరిత్ర సృష్టించిన టీమిండియా అంధుల క్రికెట్ జట్టు

బెంగళూరు డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: టీమిండియా అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో నేడు (17న) బంగ్లాదేశ్ తో జరిగిన ఫైనల్లో120 పరుగుల తేడాతో విజయం సాధించి టీ20 ప్రపంచకప్‌ను వరుసగా మూడోసారి ఎగరేసుకుపోయింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది.అనంతరం 278 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బంగ్లాదేశ్ మూడు వికెట్ల నష్టానికి 157 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. గతంలో 2012, 2017 ప్రపంచకప్‌లను సొంతం చేసుకున్న టీమిండియా వరుసగా మూడోసారి కూడా టైటిల్ విజేతగా నిలిచి రికార్డు సృష్టించింది. అంధుల టీ20 ప్రపంచ కప్‌ను మూడోసారి చేజిక్కించుకున్న భారత్‌పై తాజా, మాజీ క్రికెటర్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

తుది పరీక్షలకు అర్హత సాధించిన 626 మంది అభ్యర్థులు

ఖమ్మం, డిసెంబర్ 17: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్ట్రెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా శనివారం జరిగిన దేహదారుఢ్య పరీక్షలకు 980 మంది హాజరైయ్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇందులో 626 మంది అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. శనివారం మొత్తం1192 మంది అభ్యర్థులు హాజరు కావాల్సివుండగా 980 మంది హాజరై ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు.

మాచర్ల ఘటనలో పోలీసుల వైఫల్యం లేదు: ఎస్పీ రవిశంకర్

పల్నాడు డిసెంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జిల్లాలోని మాచర్ల ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ రవిశంకర్ అన్నారు. మాచర్ల ఘటనలో పోలీసుల వైఫల్యం లేదన్నారు. టీడీపీ ఆఫీస్ ను ఎవరూ తగలబెట్టలేదని చెప్పారు. కొంత ఫర్నీచర్‌ను బయటవేసి నిప్పుపెట్టారని ఎస్పీ వెల్లడించారు. మాచర్లలో కిరాయి హంతకులు ఉన్నారన్న సమాచారంతో కార్డన్ సెర్చ్ చేశామన్నారు. కాని పెద్దగా అనుమానితులు దొరకలేదని పేర్కొన్నారు. గతంలో ఫ్యాక్షన్‌లో ఉన్నవాళ్లు నిన్నటి ఘర్షణలో పాల్గొన్నారని చెప్పారు. వారందరినీ గుర్తించామని ఎస్పీ రవిశంకర్ తెలిపారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.